Regd No M 3289 విడిపత్రిక అణా Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — జూన్ ౨౧ వ తేది ౧౯౩౭ సోమవారము అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౧ } ట్రూపుబజారు హైదరాబాదు - దక్కన్. { సంచిక ౧౩

శా. శ. ౧౮౫౯ — శ్రీ ఈశ్వర సం॥ జ్యేష్ఠ బ॥ ౧౩ సోమవారము — ౧౩ అమర్దాదు ౧౩౪౬ ఫ.

౧౦ పాయిలకు — ౧౦ మైళ్ల ప్రయాణము

జపానుదేశములో అభివృద్ధి

ఇప్పుడు భారతదేశమందలి ఆధునిక నాగరకతాభివృద్ధియంతయు, బ్రిటిషు పరిపాలనవలననే వినాశము చెందునని భయపడువారలకు "త్రిసాధనపత్రిక"లో [illegible] గారు ఈ క్రింది జపానుదేశపు ప్రాముఖ్యాభివృద్ధిని ఉదహరించుచు సమాధానమొసగుచున్నారు:—

జపాను దేశమంతయు చిన్న ద్వీపము. ప్రాచీన నాగరకతగాని పాశ్చాత్య నాగరకతగాని దానికి లేదు. ఒక్క చీనావారికి తప్ప అట్టి ద్వీపమున్నదని యెవరికీ తెలియదు. ౧౮౫౦ సంవత్సరప్రాంతమున అనగా ఇప్పటికి సుమారు ౮౫ సంవత్సరముల క్రిందట దచ్చినవారలకు ప్రయాణికులు ఆకస్మికముగా జపాను తీరము సమీపించి అట్టిదేశమున్నదని కనుగొనిరి. జపాను వారికి వారితో వ్యాపారసంబంధములుగూడ నేర్పరచుకొను నిష్టముండలేదు. కాని యూరోపియనులు తమ ఫిరంగులచూపి భయపెట్టి వారినిబలముతో వ్యాపారము చేయుటకు ఒప్పించుకొనిరి.

అప్పటి జపాను సాంఘికజీవనము అతినీచస్థితిలో నుండెను. జనులు విద్యావిహీనులు, దరిద్రులు ఏకొలది జమీందారులతో వారితో పని చేయించి తాము సుఖపడుచుండిరి. జమీందారులలో నైనా ఐకమత్యము లేదు. వారు పరస్పరము అసూయాగ్రస్తులై ద్వేషించి కలహించుకొనుచుండిరి. దేశము శాస్త్రములు లేవు యంత్రములన్న ఎరుగరు. ఒక్క విధమగు పట్టు తయారు చేయుట తప్ప మరేమియు చేయుట తెలియదు. ఇంకొక్క పరిశ్రమయు ఆ దేశములో లేదు. ప్రభుత్వము జనులను భక్షించుటయేగాని రక్షించుటయెరుగదు. వారికి సొంత ఓడలు లేవు. స్టీమరులు, రైళ్లు వారెరుగరు. దేశములో పట్టణములు లేవు. పెద్ద ఇండ్లు కట్టిన భూకంపములు వచ్చును. అగ్నిపర్వతములు చాల. ౮౦ సంవత్సరముల నాటి జపాను భయానక స్థితియిది. పాశ్చాత్యులు తమ నాగరకతను పుష్కలముగ జపానులో దిగుమతి చేసిరి. అన్ని సరకులను జపాను విదేశీయులవద్దనే కొనవలసినదేగాని వారికి అమ్ముటకు జపానువారివద్ద ఒక పట్టుతప్ప వేరేమియు లేదు. జపాను ధనమును విదేశీయులు కొల్లగొట్టుచుండిరి.

ఇట్టిదోపిడి ఒక పదిసంవత్సరములకాలము జరిగినతోడనే జపాను మేలుకొనెను. ప్రజలు కనుతెరచిచూచిరి. ప్రభుత్వాధికారులు జమీందారులు తమ ప్రత్యేకసౌకర్యములను మాని ప్రజలతోపాటు దేశము నుద్ధరించుటకు నడుముకట్టినిలచిరి. దేశాభ్యుదయమునకే యేమార్గములు పనికివచ్చునో వానినన్నిటిని అవలంబింపసాగిరి. విద్యావిధానమును మొదట చక్కబరచిరి. తమ యువకులను అమెరికా, ఇంగ్లాండు, జర్మని వంటి దేశములకు పంపి అక్కడి పరిశ్రమలు వృత్తివిద్యలు ప్రవేశపెట్టిరి. [illegible] తమదేశములో [illegible] పాశ్చాత్యులవలె [illegible] ఇప్పుడు జపానులో [illegible]

జపాను కొంపానీలు మనదేశములోవలె కేవలము కొన్నిముఠాల చేర్పించు సాహిత్యపాఠశాలలు గావు. ప్రకృతిరహస్యముల నధ్యయనించి, దానికి తగినను మానవసౌభాగ్య సౌఖ్యములకు వినియోగింప చేయుకర్మాగారములని యిప్పటికి యేండ్లలో జపాను పరిశీలించినారు. ఏయే వస్తువులను వారు పాశ్చాత్యులనుండి కొనుచుండిరో వానినిటాకే ఉత్పత్తిచేసి వాకధనమును పాశ్చాత్యులకే అమ్మునైపుణ్యమును సంపాదించిరి.

౧౮౭౨ సంవత్సరమున జపానువారు నౌకానిర్మాణమునకు ప్రారంభించిరి. ఆ సంవత్సరం మొత్తము నొకటే స్టీమరును నిర్మించిరి. ఈ అరువది సంవత్సరములలో జపాను నౌకలు ప్రపంచమునందంతటను వ్యాపించినవి. వారి యుద్ధనౌకలు ప్రపంచములో మూడవస్థానము నాక్రమించి బ్రిటిషువారికి సరిజోడులుగా నున్నవి. ౧౯౦౫ లో జపానువారు రష్యాఅంతటిగొప్ప సామ్రాజ్యము నోడించి ప్రపంచము నే విస్మయాశ్చర్యములపాలు చేసిరి. జర్మనియుద్ధములో జపాను నౌకలు ఆసియా, ఆస్ట్రేలియాలను కాపాడు బాధ్యతవహించి చీనాలోని జర్మనీ రేవులను పసిఫిక్ సముద్రములోని జర్మనీద్వీపములను జయించి చేజిక్కించుకొన్నవి.

వ్యాపారవిషయమున జపానునౌకలు ప్రవేశింపని తావులేదు. మనకిప్పటికి చాలచక్కగ అగుపడు జపాను స్టీమరులలో సరకులు పంపుట గూడ సులభము. మనదేశములో శేరొకటిగా నుండి బొంబాయికి ఒక రేలుపట్టిని పంపుటకగు రైల్వేఛార్జికంటె బొంబాయికి యేడువేల మైళ్ళ దూరములో నున్న జపాను ముఖ్యపట్టణమగు టోకియోకు తీసికొనిపోవు స్టీమరుచార్జీ తక్కువ అగుచున్నదో మనదేశవ్యాపార నష్టమునకును జపానుదేశ వ్యాపారాభివృద్ధికిని కారణము తేటపడగలదు. ఇంత సులభముగా వారు తమ ఓడలను ఎట్లు నడుపగలుగుచున్నారు? ప్రజలకు ఈ నౌకాపరిశ్రమను ప్రభుత్వము నేర్పుచున్నది. జపానువర్తకులు నౌకావ్యాపారములో నష్టపడినయెడల ప్రభుత్వము వారినష్టమును కట్టి ఇచ్చును.

మనదేశము పూర్వము నౌకావ్యాపారమునకు ప్రసిద్ధిజెందినది. ౧౫౦ సంవత్సరముల క్రిందటివరకు మనదేశము విదేశాలకు మనఓడలు [illegible] వ్యాపారము చేయుచుండెడిది. దేశము బ్రిటిషువారివశమైన పిమ్మట మనఓడల వ్యాపారము నశించెను. ఇప్పటికిని నౌకానిర్మాణమునకు [illegible] మనవ్యాపారమంతయు విదేశీయుల ఓడలలోజరుగుచున్నది. ఇతర దేశముల వర్తకులు మనదేశ సముద్రతీరవ్యాపారముగూడ విదేశీయ కంపెనీల చేతులలోనున్నది. ఇందువలన మన కెన్నికోట్లు ఏటేట నష్టమగుచున్నదో చెప్పనలవిగాదు. జపానులో కంపెనీలు యెన్నియో యేండ్లకుముందే ఇండియాలో మిల్లులు స్థాపింపబడెను. ఇప్పుడో మన మిల్లులకు కావలసిన యంత్రములను సైతము జపాను సరఫరాచేయ కలుగుచున్నది. ఒక్క గుండుసూది నైన విదేశములనుండి ఆధారపడిన దుస్థితి మనదేగాని ప్రపంచమునకు ఏయంత్రము నైనా గలిగిన యంత్రములను సరఫరాచేయగల సామర్థ్యము జపానువారిది. దీనికేమికారణము?

జపానులోని బ్యాంకులు జపానువారివే. కేవలము వడ్డీవ్యాపారము చేయుటమాత్రమే వారిబ్యాంకుల పనిగాదు. పరిశ్రమలను పోషించి వ్యాపారాభివృద్ధి కావించుటవారిపని. అందుకు ప్రభుత్వమువారితో బ్యాంకులకు ఎక్కువగా [illegible] నున్నది. బ్యాంకులలోని ధనము వారు ఊరకపడియుండనీరు. దానిని వృత్తివిద్యలు నేర్చుకొనువారలకును, పరిశ్రమాగారములకును వ్యాపారసంఘములకును తక్కువవడ్డీలకు అప్పుగానిచ్చెదరు. ఈవిధముగా వారిపరిశ్రమలు వారి వ్యాపారములు సర్వతోముఖముగా అభివృద్ధిగాంచుచున్నది.

జపాను చక్రవర్తి ప్రజల అభ్యుదయమును అపేక్షించువాడేగాని అయన ఎట్టి అందోళన, ప్రజాప్రయత్నమును లేకనే ప్రభుత్వాధికారముల ను ప్రజాయత్తము చేసినాడు. ఇప్పుడు చక్రవర్తి అధికారము పేరుమాత్రమేయైనను ప్రజలకాతనియందు గౌరవమర్యాదలు మెండు. అతనికై ప్రాణములర్పించుటకును నాయసిద్ధము! జపాను ప్రభుత్వలక్ష్యము ప్రజల అభ్యుదయము సౌఖ్యము తప్ప ఇతరముకాదు. కావున జాతిఅభివృద్ధికై యేసౌకర్యములు కావలెనో వానినన్నిటిని పరామర్శతో ప్రభుత్వము నిర్వహించుచుండును. జపానులో పోస్టుకార్డులు మూడుపైసా లకంటెతక్కువ. మనకార్డునకు నాలుగు [illegible]. అదేశములో పోస్టుకవరువెల నాలుగు [illegible]. రైల్వేచార్జీలుగూడ చాలతక్కువ, ఇటీవల మోటారుప్రయాణములు హెచ్చినవి. జపానులో ఒకగ్యాలన్ పెట్రోలువెల [illegible]. మనదేశములో రూపాయిమొదలు రూపాయిఅరణాలవరకు గ్యాలన్ ఖరీదు. ఏల ఈ వ్యత్యాసము? పెట్రోలుఖరీదు ఒక్కటేగాని ఇండియాగవర్నమెంటు ఒక్కొక్క గ్యాలన్ మీద విశేషముగాపన్నువేసి దానిఖరీదును ఒకటిన్నర మూడు నాలుగంతలు చేసినది.

కావున జపానులో నాలుగణాలిచ్చిన ౫ మైళ్లబాడుగ మోటారువచ్చును పదిమైళ్లనిపోయినప్పటికి [illegible] ఒకమోటారు సిద్ధము. ప్రపంచములో మూడవపట్టణమగు టోకియోలో ఏమూలనుండి ఏమూలకైనను ఐదుఅణాలబాడుగతో పోవచ్చును ఢిల్లీలో మూడుమైళ్ల ప్రయాణమునకు నాలుగురూపాయిలకు తక్కువకాకుండ బాడుగ ఇవ్వవలెను. జపానులో ట్రాంబండి బాడుగ [illegible]. [illegible] సుప్రసిద్ధమైన ట్రాంబండిలో పదినయాపైసలిచ్చిన పదిమైళ్లు ప్రయాణము చేయవచ్చును అక్కడ ఎలెక్ట్రిసిటీ అంతచౌకగా సప్లయిఅగుచున్నది. ప్రతియింటను జపానులో రేడియోలున్నవి వారికి రేడియో [illegible] అరణాలుమాత్రము. అట్టిప్రజలు జ్ఞానమునందును, ఐశ్వర్యమునందును అభివృద్ధిగాంచుచున్నారనిన ఆశ్చర్యమేమి?

జపానులో గవర్నమెంటువారు పరిశ్రమలకు అత్యంతసులభమగు వడ్డీతో అప్పులిచ్చెదరు. రైతులకు కావలసిన సౌకర్యము లిచ్చుటేగాక వారిధాన్యములను వారిపట్టుబట్టలను వారు తయారుచేసిన ఇతరపదార్థములను సామానును ప్రపంచములో నెక్కడ ధరయున్నదో తెలిసికొని అక్కడ అమ్మించెదరు. [illegible] జపానుసరకులు [illegible] ఐరోపియనులు తాళజాలక [Yellow Peril] పచ్చభూతము అని పసుపురంగు జపానువారును నిరసించి మాటాడుచున్నారు. [illegible] జపానులో [illegible]. గవర్నమెంటుగాని [illegible] అమ్మివేయుటకు లేదు మనదేశములోని [illegible] ఎంతయో పెరిగిపోగలదు.

ఈ ౧౫౦ సంవత్సరములలో భారతదేశమందు వ్యాపించిన నిరుద్యోగము, దారిద్ర్యము పారతంత్ర్యమువలనను ౭౦ సంవత్సరములలో జపానులో కలిగిన ఈ అభ్యుదయమునకు కారణము, మనదేశప్రభుత్వము మనదికాదు, మనకొరకును గాదు. జపాను ప్రభుత్వము జపానువారిది వారికొరకే యేర్పడినది చేయుచున్నది అనుటకు వేరేయున్నది!

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు తమపేర వ్రాయవలెను.

నో:— చందానంబరు తమకుపంపుపత్రిక పైన వుండును.

కవి హృదయము

లక్కరాజు లక్ష్మీకాంత కవిశేఖరుడు

("సాహిత్య సమితి" పద్యము)

కవుల హృదయ ద్వారములను
ఎవడురా చూచింది తెరచి!
కవుల ఎడదల సంద్రములను
ఎవడురా చూచింది తరచి!
తమ్ముడా!
కవుల హృదయము॥

కవులటంటేను కన్నుగానక
ఎవరటంచూ నెంచెదోయి!
కవియటంటే రాజురా! పెద
చెవిని బెట్టకు వానిపల్కుల!
కవుల హృదయ॥

మినుకుమినుకు మంటిచుక్కకు
మెరుగుపెట్టెడు కంసలాడోయి
చినుకుచినుకగ రాల్పుమబ్బుల
మనుపురంగుల కర్తయితడోయ్!
కవులహృదయ॥

కోయిలలోపలి చిట్టి తరగల
పలుకుతో! తా పలుకుచుండును,
అలుకలూనిన యాలి కన్నుల
మలకలో మలకయ్యి మెలగును
కవుల హృదయ॥

వాగుతో వాగయ్యి హృదయము
పరవశయ్యి కలిగి పాఱును
తీగెతో తీగయ్యి సాగుచు
తిన్నగా మిన్నెక్కి ప్రాకును,
కవుల హృదయ॥

తళుకుబంగరు మెరుపు తీగెతో
తాను మెరసి దాగిపోవును
తళుకుమాత్రము తళుకు తళుకన
మెరుపుతో తా నడచుచుండును
కవుల హృదయ॥

కడలి రొమ్మున కలుగు లేవో
కాంతతో నీ వాడుచుంటేను
ఒడలు మఱచి తన్మయుండయి
యొంటిగా తా నాట్యమాడును!
కవుల హృదయ॥

తారతారల వాటికలను
త్రవ్వుపోవడు తారలోయ్!
ప్రాత ముచ్చట లన్నిదెలియక
పాడుచుండే పాట కాదోయ్!
కవుల హృదయ॥

యోగ యోగంబుల వార్త తెల్లను
ఊహతో తా నల్లుకొనుచు
జగము తెల్లను తేట పడగను,
చదివి యర్థము నందు బాపుడు
కవుల హృదయ॥

చుక్కలను లెక్కించి చెప్పెను
సూర్యుడైనా కరణమోయ్!
ప్రక్క విడకతో సత్యలోకపు
పాటలన్నీ పాడునోయ్!
కవుల హృదయ॥

రాతి గుండెను నీరు చేయును,
రంపకోత విరిన్ని చేయును
నాతినైనను రాతి చేయును
పలుకు పల్కులు తేట తేర్చును.
కవుల హృదయ॥

కవియటంటే పిచ్చివాడో,
కాముకుండో, ఎవడో కాడు!
చవుల బుట్టగ పాడుచుండును
జగము వింతా తీపి నింపును
కవుల హృదయ॥

కోయిలలతో కూయుచుండును
కొమ్మయై తా నూగుచుండును
వేయి వేషము లేయుచుండును
విశ్వమెల్లెడ తాండవించును
కవుల హృదయ॥

మానవుల కాపించ కగ్గలు
మనవులోయీ! తమ్ముడా!
జ్ఞాన మందరు గలియ నేరని
వాని పాటల పాడుచుండును—
కవుల హృదయ॥

ఆశాజ్యోతి

నెల్లూరి కేశవస్వామి గారు

అంధకారములోన
ఆకాశ వీధిలోన
అమర జ్యోతి! వెలిగినావో నా
ఆశాజ్యోతి! వెలిగినావో

* * * *

పగటు చీకటి నాడు
కన్నులై కొనునాండి
వెలరాని ఉక్కిళ్ళ
వెల్లువగు పడ్డోడి
కన్నెలను త్రై వెలిగినావో నా
ఆశాజ్యోతి! వెలిగినావో

* * * *

కారుమబ్బులు విన్ను
క్రమ్మకొన రాగా
కష్టించి కన్నెత్తి
కడసారి వసూడ
కొత్తగా వెలిగినావో నా
ఆశాజ్యోతి! వెలిగినావో

* * * *

తెలతెల్ల వారగా
తెప్పరిల్లగ నేను
తెల్ల వాకసము పై
తెలతెల్ల పోతూ
చల్లగా వెలిగినావో నా
ఆశాజ్యోతి, వెలిగినావా.

జిల్లాలు

భువనగిరిలో వైశ్య స్త్రీ పునర్వివాహము

సంఘసంస్కరణము చిన్నచిన్న పట్టణములలోను, తదితర గ్రామాంతరములలోను ప్రచారమునకు రావడము బహుకష్టము. (ముఖ్యముగా స్త్రీ పునర్వివాహములకు సంబంధించిన్ని ఆటంకములు) పట్టణవాసులలో వైశ్యులు చెరచేరడం అతిదుర్లభము. కారణమేమిన, యిచ్చట సంఘసంస్కరణాభిలాషుల సంఖ్య తక్కువ. ఇట్టి సందర్భములో రాజశ్రీ పుల్లంశెంకయ్య గుప్తగారును, రాజశ్రీ కొంచంకేవయ్య గుప్తగారును, సేటు రాందయాలుగారును, ధైర్యసాహసములతో సనాతనులకు వెరువక, సికింద్రాబాదు వైశ్యసేవాసమితివారి సహాయమునకోరి వారియాజమాన్యమున యీశ్వరనామసంవత్సర వైశాఖ ౧౧౦౧౩ ఆదివారము ఉదయము ౧౧ గంటలకు యెలిమినేడు అచ్చయ్యగారి సహోదరుడగు రామచంద్రయ్య (ఇప్పుడుండునది భువనగిరి) గారికిని పోలేపల్లి లింగాలాజయ్యగారి సహోదరియగు నరసమ్మకును భువనగిరికంబాలో ఉన్న లక్ష్మీనారాయణస్వామి దేవాలయమునందు బ్రహ్మశ్రీ పులిపాక కోటయారాధ్యులవారి పౌరోహిత్యమున వివాహమహోత్సవము (అగ్రాసనాసీనుల జయజయధ్వనుల మధ్య) అతివైభవముగా జరుపబడుట గొప్పవిషయమే. ఈవివాహములో వితంతూద్వాహములను సమర్థించు ఉపన్యాసము లొసగబడెను.

తదుపరి అందరు భోజనములుచేసిరి. మధ్యాహ్నము కొంతవిశ్రాంతి తీసుకొని సాయంత్రం ఊరేగింపు మహోత్సవము జరిపిరి. రాత్రి సుమారు ౯ గం॥లకు వివాహాధ్యక్షులగు కొంచం కేవయ్య గుప్తగారు వారియింటిలో విందు నేర్పాటు చేయించిరి. విందులో అందరు సాగ్గాని భోజనాదుల స్వీకరించినతదుపరి వివాహ కార్యక్రమము ముగించబడెను.

ఈకార్యక్రమము శ్రద్ధతో నెరవేర్చినవారందరికి నేను అనేకవందనములు పెట్టి విన్నవించునదేమన యికముందుకూడ యిటువంటికార్యములు యిప్పటివలెనే కడుఉత్సాహముతో జరుపగలందులకు కోరుచున్నాను.

సికింద్రాబాదు } ఇట్లు
యస్. యస్. యస్. గుప్త

బీబీనగరము

శ్రీవిద్యలాంధ్ర పఠనాలయము

[ఒకవిలేఖరి]

ఈపఠనాలయము దాదాపు మూడుసాంవత్సరములక్రింద స్థాపింపబడి క్రమాభివృద్ధిగాంచుచున్నది. దీనికి

అధ్యక్షుడు	శ్రీయుత	గుం నారాయణ రాజాగారు
ఉపాధ్యక్షుడు	„	యెదుగని మల్లయ్యగారు
కార్యదర్శి	„	మల్లోజి నాగభూషణాచారిగారు
సహాయకార్యదర్శి	„	లక్ష్మీనారాయణాచారిగారు
కోశాధిపతి	„	ప్రొద్దటూరి పాపయ్యగారి లింగయ్యగారు

వచ్చెడి పత్రికలు —

౧-ఆంధ్ర వారపత్రిక ౨-గోలకొండ ౩-భారతి ౪-వైశ్య ౫-శిల్పభారతి ౬-ప్రజామిత్ర ౭-కృష్ణాపత్రిక ౮- దక్కను వైశ్య ౯- వాహిని. ఇవిదాతలచే పఠనాలయమున కివ్వబడుచుండును-శ్రీయుత యెదుగని హనుమాజీగారి నారాయణగారు తమబంధువులలోని యొకగదిని పఠనాలయమునకు ఉచితముగానిచ్చిరి-శ్రీయుతయెదుగని నాగయ్యగారు ౧ గడియారమునిచ్చుటకు వాగ్దత్తము చేసిరట-ఈలోపలనే ఇవ్వగలరు-ఇచ్చట ధనవంతులగు సంపన్నులు కొందరున్నారు కాని యేకారణము చేతనో వారలీపఠనాలయమునైన తగినంతశ్రద్ధజూపుటలేదు-స్థానికులును విద్యావంతులునగు యెదుగని సోమలింగకవిగారివిధయమున శ్రద్ధవహించి చాలయభివృద్ధికి తోడ్పడ-ప్రస్తుతము పనిచేయుచున్న యువకులను మరి యుత్సాహపూర్వకముగ ప్రశంసనీయమునైనవి-ఇప్పుడీపఠనాలయమున కొన్ని గ్రంథములు కూడనున్నవి. ఇంకనుకొన్ని తెప్పించు యుద్యోగములోవుననే గ్రంథాలయముగా మార్పుదలచి యున్నారట

కావలెను

తాండూరు (వాడీసమీపమున) లోని ప్రాథమిక పాఠశాలకు (రెండు) హిందూ ప్రధానోపాధ్యాయుని కావలెను. యోగ్యతనుబట్టి వేతన మీయబడును. వయోవృద్ధులగు పురుషులకుగూడ అవకాశ మీయబడును. దరఖాస్తులు వివరములతో

వడ్లకొండ—నరసింహారావు
బాలికల ఉన్నత పాఠశాల
సుల్తాను బజారు హైదరాబాదుకు
వెంటనే పంపవలెను.

తెలంగానా వార్తలు

ఆంధ్రమహాసభాధ్యక్షులవారికి జగత్యాల స్వాగతము

జగత్యాల ౨౩-౨-౪౬ ఫ.

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభాధ్యక్షులగు శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డి గారి కరీంనగరముజిల్లా పర్యటనవార్త సంపూర్ణముగా ఇదివరకురాని కొన్నివిశేషములు జగిత్యాలకు సంబంధించినవి అచటి ఆర్యవైశ్యసంఘ కార్యదర్శియగు కె. శివరాజగుప్తగారిచే పంపబడిన వార్తలోనున్నవి. అవి ఇప్పుడు ప్రకటించబడుచున్నవి:—

కేటికి ఎనమిదిమైళ్ల దూరమందు శ్రీయుతకురవరము ప్రతాపరెడ్డిగారు ఒక్కొక్క—ఉత్తరము చేతవేసుగా. శ్రీయుత కొట్టా శివివాసరావు వకీలు శ్రీయుత శాస్త్రి హన్మాండ్లుగారివెరట శ్రీయుత కొండావెంకట రంగారెడ్డిగారు [వివిధ ఆంధ్రమహాసభాధ్యక్షులు, శాసనసభాసభ్యులు, హైకోర్టువకీలు] జిల్లాపర్యటనసల్పుచు జగత్యాల గ్రామమునకు ది 23-8-46 తేదీన వచ్చుచున్నారని వ్రాసియుండిరి. అనంతరముగూడ రెండు మూడుత్తరములు పైసంగతి తెలుపునవి వచ్చినవి. అప్పటినుండి జగత్యాలలోని కొందరి ప్రముఖులలో ముఖ్యముగా యువకులలో ఒక ఆందోళన జరిగినది. నిన్న ఆర్యవైశ్య సంఘము తరపునుండి ఒకప్రకటన (వారిమూలకముగా సైదాబాదు ప్రకటనచేయబడినది. నిన్నటితేదీన సాయంత్రము 7 గంటల ౪౦ నిమిషములకు గ్రామమధ్యములోనున్న క్లాక్టవరునుండి బాజాభజంత్రీలతోసహా గ్రామస్థులు గ్రామము బయట దక్షిణభాగమునందున్న ఇన్స్పెక్షన్బంగాళా సమీపమువరకువెళ్లి వారిరాకకై ఎదురుచూచుచుండిరి. సుమారు ౮-గంటల ౨౦ నిమిషములకు ఒక మోటారు కరీంనగరములోనుండి వచ్చుచున్నదని ప్రజలందరు సంతోషముతో తెలియుచున్నారు. తోరణము కట్టించుటకు ప్రారంభించిరి. గ్రామస్థులు తెలుపుచున్నారు. ఇంతలో మోటారుకారులో శ్రీయుత కొండావెంకటరంగారెడ్డిగారు, మాదిరాజు హన్మంతరావుగారు, కురవరము ప్రతాపరెడ్డిగారు మరియు కరీంనగరముజిల్లా ఆంధ్రజనసంఘ కార్యదర్శియగు శ్రీయుత ఎల్లారెడ్డిగారు. వారలకందరికి పూలమాలలువేసి, బహుళ ఊరేగింపుతో గ్రామములోనికి తీసికొనిపోయిరి.

సదరివూరేగింపు అయిన అనంతరము సభ అన్నెల్ లో సుమారు ౭ గంటలకు సమావేశమైనది. సమావేశమునకు రెండువందల ఆంధ్రప్రజలు సభలో హాజరైయుండిరి. శ్రీయుత కొండావెంకటరంగారెడ్డిగారు ప్రజలయొద్దేశముపకారము అధ్యక్షపీఠము నలంకరించిరి. వెంటనే బహ్మశ్రీ కె. ఎస్. లక్ష్మీరాజగుప్తగారు ఆయుర్వేదడాక్టర్ (ఆర్యవైశ్యసంఘమును ప్రోత్సహించుచుండెడివారు) ఆర్యవైశ్య సంఘముతరపునుండి వ్రాయబడిన స్వాగతపత్రమును చదివి వినిపించిరి.

ఉపన్యాసములు

శ్రీయుత కురవరము ప్రతాపరెడ్డిగారు చిన్న ఉపన్యాసమిచ్చిరి. మనలో శైర్యసాహసములు లేకపోవుటకు అవిద్యయే కారణమనియు, అన్ని విషయములలో వెనుకబడియున్నామనియు, విద్యావ్యాప్తి ప్రచారమునకు తేవలయుననియు చెప్పిరి. ప్రపంచములో మన హిందూదేశము వెనుకబడియున్నదనియు, అందులో మన నిజాంరాష్ట్రము ఎక్కువగా అన్ని విషయములలో క్రిందిస్థాయిలోయుండి అందులో ముఖ్యముగా ఆంధ్రస్థితి ఇంకను హీనస్థితియందున్నదనియు, ముఖ్యముగా కరీంనగరము జిల్లా అంతకన్న అధోగతిలోనున్నదనియు విచారము గానమిచ్చిరి. ఇట్టిస్థితిలో మనమందరము అమితమైన ప్రయత్నములుగావించి పైకిరావలయునని, ఉత్సాహముగా పనిచేయవలయునని చాల ప్రోత్సహించిరి. ఇంకను ఇతరదేశములకు మనదేశమునకును పోల్చి తారతమ్యములు జూపెట్టిరి. అస్పృశ్యతనుగురించి చాలను చెప్పిరి. అనంతరము శ్రీయుత మాదిరాజు హనుమంతరావుగారు విద్య, విశమత్యము ఆంధ్రసంఘోద్దేశ్యములు, వారు చేయుచున్నకృషి మరియు అనేకవిషయములు చాలవరకు చెప్పిరి. తదుపరి శ్రీయుత కొండావెంకట రంగారెడ్డిగారు విద్య, విశమత్యము, వర్తకస్వాతంత్ర్యము, వెట్టిచాకిరి, బలోత్పాదారులు ఇనాములగురించి చాల విపులముగా ఉపన్యసించిరి. ఆంధ్రమహాసభల పుట్టుపూర్వోత్తరములుకూడ చాల విపులముగా చదివిరి. శ్రీయుత ఎల్లారెడ్డిగారు వెలిమనస్థితి చాల హీనముగానున్నదని విచారమునొందుచు, చప్పున యువకులందరు బాలులుదేరి శ్రద్ధతోపాటుపడి సంఘసేవచేయవల్సి యున్నదని చదివిరి. అనంతరము కె. ఎస్. లక్ష్మీరాజగుప్తగారు జగత్యాల పౌరులు తెలుపుము సైగోప్యాయతలు కష్టపడి లోకోపకారార్థమై ప్రాణ, మన, ధనములనుండి సంఘసేవ చేయుచు ప్రజలసౌఖ్యము తమసౌఖ్యమునెంచి జిల్లాల పర్యటనమునల్పుచు మార్గమునకు శ్రమతో వచ్చిన మాకు సద్విషయములు బోధించినందులకు జగత్యాల ఆంధ్రుల తరపునుండి కృతజ్ఞతావందనము అర్పించిరి. అనంతరము సభ ఆపివేయబడినది.

సభ ముగిసిన అనంతరము శ్రీయుత శ్రీనివాసరావుకుంటగారి తమయింటిలో వారికి విందొసగిరి.

నేటుదయము సుమారు ౭ గంటల సమయమున ఆర్యవైశ్యసంఘాధ్యక్షులైన బ్ర. శ్రీ రాయించ లక్ష్మీ కొంతముప్తగారు వారికి తమగృహములో టిఫిన్, కాఫీలు విందొసగిరి. అనంతరము ఆయుర్వేద ఔషధనిలయసంస్థాపకులు బ్ర-శ్రీ-కె. ఎస్. లక్ష్మీరాజగుప్తగారు వారిని ఆహ్వానించ ఔషధనిలయమును దర్శించి తదుపరి గ్రంథాలయమును గూడ వీక్షించి సుమారు ౭-గంటల సమయమున "ఆంధ్రమాతాకుజై" అను ధ్వనులతో కోరుట్లకు వెళ్లిరి.

ముఖ్యముగా ఈసమావేశమునకు కృషిసల్పిన బ్ర-శ్రీ- బట్టు గోపాల్ మల్లేశముగారు బి.ఏ.ఎల్ ఎల్.బి. సికిందరాబాదు, శ్రీ టేకుమల్లారెడ్డిగారు సిద్ధంశెట్టి వీరసంగయ్యశ్రేష్ఠిగారు, రామకృష్ణయ్యగారు, గంగారాముగారు, వీరరాజముగారు, మొదలగు యువకుల కృషి చాలప్రశంసార్హమైనది. గొప్పవారాయకులు వచ్చుచున్నారన్న పుత్తరము చూచినప్పటినుండి పైయువకులు ఉత్సాహముతో పై నాయకులు ఎప్పుడువచ్చెదరాయని నిరీక్షించుచు సభవిషయమై ఆలోచనలు చేయుచు కృషిసల్పిరి. అందుకుగాను ఆర్యవైశ్యసంఘమువారు కృతజ్ఞతావందనములర్పించుచున్నారు.

వెట్టి చాకిరి సూత్రము

జిల్లాలలో చిత్ర విచిత్రములు

ఒక ఆర్యసమాజ ప్రచారకుడు నల్లగొండజిల్లాలో సంచారముచేసి ఆదిహిందువులలో మహమ్మదీయమతప్రచారము నుగూర్చి కనుగొనినవిషయములలో వెట్టిచాకిరిమాత్రముగ ఉపయోగించబడుచున్న విధమునకు ఒక చిత్రమైన ఉదాహరణము గమనించదగియున్నది.

మిరియాలగూడెం తాలూకాలో చేరిన కుక్కడంగ్రామములో ఒక ఆదిహిందూస్త్రీని దఫేదారుగారు వెట్టికిరమ్మనిపిలిచిరి: ఆమె తనయింటిలో పిల్లవానికిఅమ్మవారు పోసియున్నదనియు, ఇంటదొవ్వారు లేరనియు, వంటకూడలేకుండెననియు, తనకు కొంచెము తాళిన తరువాత వచ్చెదననియుచెప్పి, కొంచెము ఆలస్యముగా పోయెనట. ఆరోజు ఆమెకువంటకూడలేకుండెనని ఒకవాదము దఫేదారుకు తెలిసినమాచూచిపోవుటవల్ల, ఆహిందూ స్త్రీకి మనస్సునొచ్చునట్లు పరుషములాడుటయే గాక, కొంతరకు కొయ్యకుద్దియుక్కి నుగూడ చేసెనట. ఇదివరకే ఆతిథ్యాతిథేయవాదులోజాలాడియునని ఆర్యసమాజప్రచారకులవారు వ్రాయుచున్నారు—

ఆర్యసమాజ ప్రచారకుని వెట్టి చాకిరి ఫర్మానుబోధకు మహమ్మదీయులు ఆనందించుట

ఇంకొకసంగతి ఈఆర్యసమాజప్రచారకుడే వెట్టిచాకిరినిగూర్చి ప్రభువుగారిచ్చినఫర్మానున్నప్రభుత్వమువారి ఆజ్ఞయున్నగం తెలుగుపుస్తకము (ఆంధ్రజనకేంద్ర సంఘమువారిచే ప్రచురింపబడినదానిని) ఆదిహిందువులకుచదివివినిపించుచుండగా, "ఆస్మమత్ తర్ద్రీకుఇస్లాము" సభ్యులవచ్చిన పంతులుగారును, ఇతర మహమ్మదీయులును, దఫేదారుగారును అక్కడచేరి ... తెలిసి, తామునుఆవిషయములను బోధించుచున్నామని చెప్పి, తమసంతోషమును వెల్లడించిరి. ఆర్యసమాజప్రచారకుడు ప్రభువుగారి ఫర్మానుకాపీ ప్రతులను ఆదిహిందువులలోని పెద్దమనిషికి (రామసంగదెంకయ్య) ఇచ్చెను. అంత దఫేదారుగారు దానిని తనకిమ్మని ఆడిగికొని పోయిరట. కాని తక్కినమహమ్మదీయులుమతిలోని తమకిష్టముకాదనిఅంది తెల్పిరి. అంత ఆర్యసమాజప్రచారకుడు మహమ్మదీయ మతములో గొప్పవారిగా పేరుపడిన "సాల్ సాల్" అను పేరుగల ప్రసంగము ఎంతయున్నచెప్పెను.

పనియందుగ, శాతవాహనయుంచ్ఛవారల మహమ్మదీయమతములోనికిగా అందువలగుచు ఎప్పటకలెనే హిందూఆచారములనే పాటించుచుండుటచేతానొక్కడును తన_౨౦౦మందిస్వకులస్థులవలెనే వేరుగామహమ్మదీయాచారముల ననుసరించవలెనని చెప్పెను—కాని ఆమతములో చేరనందున సిక్కమ్మఅను నామెను దఫేదారు కొని పటేలుగారుని వెట్టికిచేయాలికితక్కినవారలను పిలిచినట్లు పిలుచుటలేదని ఆదిహిందువులు చెప్పుటయేగాక, ఆదేశమందున్న పిల్లకుటుంబము చున్నసిక్కమ్మను ఒప్పుకొనెను. కావునదనికి సమాధానమియవలసివచ్చెను. అందుకు ఆర్యసమాజప్రచారకుడు వెట్టిచేయుటవిషయమై ప్రభువుగారిచ్చినఫర్మాను ఒకజాతికిమాత్రమేఇచ్చినదిగాక అందరికివిపర్తించునదని చెప్పెను. ఇంతలోతిరిగివచ్చిన "అంజుమన్ తబ్లీగ్ ఇస్లాము" సంఘసభ్యపంతులు మాటవిని, సిక్కమ్మ తమలోచేరినదనియు తమవారితో వాదించరాదనియు ఆర్యసమాజప్రచారకునికి హెచ్చరించిరట—ఇంతలో దఫేదారుకూడవచ్చి, ఈవిధముగ ప్రచారముచేయుటకు ప్రభుత్వమువారి హుకుములేనిది మీరెట్లుప్రచారము చేయుచున్నారనియు, మీరువచ్చి హిందూమహమ్మదీయులకు పోట్లాటపెట్టుచున్నారాయని ఆర్యసమాజప్రచారకుని ఆక్షేపించిరి. అందుకు ఆర్యసమాజప్రచారకుడు ఇదేఆక్షేపణలు మొదట ఆదిహిందువులను హిందూమతమునుండి తొలగించుటకై వచ్చినవారల విషయములో మాత్రము లేవా, వారినిమాత్రము ఎందుకడుగలేదుఅనిరట, అంతు సైపలేనిమహాసంఘము వారు అవాదిచ్చుచు తాము ఆదిహిందువులను శాంతపరచుటకై మహమ్మదీయమతములో కలుపుకొనుచున్నామనిరి. అందుకు ఆర్యసమాజప్రచారకుడు మీవద్ద ప్రచారకులెవరాని ఆదిహిందువులను బాగుచేయుటకు యత్నించుటకుముందు మహమ్మదీయులలో ఇప్పుడున్న బీదవారలవిద్యాభ్యాసము ... గురించి శ్రద్ధవహించి పాటుపడుటయుచితమని సూచించిరి. తర్వాత ఎట్టకేలకు వాదము ముగిసిన తరువాత అంతయు శాంతముగా జరిగిపోయెను. ఈ విధముగా ప్రచారకులు ఆదిహిందువులు వెట్టిచాకిరిఫర్మాను సూత్రము అవకాశముపొందిపెట్టి ఇష్టమున్నట్లు మోసపుచ్చకొనవలెనని పత్రికలకెక్కువనియు, అనేకరకముల చేసుకొనుచున్నారు.

అంతటయెంతులుగారు ఆవశ్యకము వారిని కూడ మహమ్మదీయమతములో కలుపుకొనవలెనన్నట్లు చెప్పుకొనిరి.

భగవానులాల్ నారాయణజీ అత్తరు వ్యాపారులు

మదీనబజారు, హైదరాబాదు

మావద్ద అన్నివిధములైన స్వదేశీ అత్తరులు, తైలములు, అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయపత్రిలు ఆర్డరుపై మెండుగునవి అమ్మబడును.

హరిజనులను తురకలలో చేర్చుకొనుటకు చిత్ర విచిత్ర యత్నములు

ఒక ఆర్యసమాజ ప్రచారకుని అనుభవములు

ఒక ఆర్యసమాజప్రచారకుడు ఇటీవల [illegible] జిల్లాలో సంచారము చేసి అచటి హరిజనులను తురకలలో కలుపుకొనుటకు [illegible] బడిన యత్నములను గూర్చి విచారించి [illegible] మాకొక దీర్ఘలేఖ పంపినారు. అందలి ముఖ్యాంశములను ఈ క్రింద తెలియజేయుచున్నాము. వారు తామువ్రాసినదానిలో సత్యాసత్యములను సత్యాన్వేషణశ్రద్ధగల ఖుఫ్యాల [illegible] తెలిసికొనవచ్చుననుచున్నారు.

ఇపుడు ఈ ప్రచారకుడు సామాన్య [illegible] మనించినది ఏమన, మహమ్మదీయమత [illegible] సంఘములక్షమున ఉన్న తాధికారయో [illegible] బడిపంతులలో లేక ప్రచారకునితో [illegible] మములనపోయి మాలమాదుగులకు [illegible] లకు, మహమ్మదీయమతములో చేరినచో, వెట్టిచాకిరి మాన్పించెదమనియు [illegible] భూములు ఇప్పించెదమనియు, పశువులు [illegible] ప్పించెదమనియు, వడ్డీలేకుండ రూపాయలు అప్పిచ్చెదమనియు, గరిచులకు బట్టలు [illegible] మనియు నచ్చచెప్పి, వారలనుండి మహమ్మదీయమతములో చేరగలమను లిఖితప్రమాణముల నుపొంది, తిరిగిహిందూమతములో చేరుచో [illegible] క్షలుపడుదురని చెప్పిపోవుచున్నారు. అట్లుపోవునపుడు, అమాలమాదుగులు అవల్చిన ప్రచారకుడో బడిపంతులో ఆశపెట్టిన విషయములను [illegible] దిగినచో, తమనారలు ఇంకను పెద్దవారుల మాటాలలో బట్టలు, రూపాయలు తేగలనని చెప్పిపోవుచున్నారు. తర్వాత కొన్ని [illegible] జాలకరకు అమాలమాదుగులు తమకు నచ్చెదమన్న వస్తువుల [illegible] పోయినచో, తురకగ్రహమున అవియిచ్చువా [illegible] రావలయునని [illegible] ప్రచా [illegible] మునివా. [illegible] విశ్వాసము [illegible] రు. కొంతకాలమునకు మహమ్మదీయ ప్రచారకులచ్చి హరిజనులను [illegible] మహమ్మదీయమతములో చేరుటకై [illegible] ఇచ్చిన లిఖితప్ర [illegible] అక్షరమ [illegible] లోకేని [illegible] యముటలేక [illegible] కనుకుండుగా [illegible] కి [illegible] ప్రభువుగారు [illegible] కిందటనె ఫర్మాను [illegible] యున్నారు [illegible] వెట్టిచాకిరిప్పించు [illegible] మహమ్మదీయమతములో చేరవలసి [illegible] కమునలేదని వారలు సమాధానమిచ్చుచున్నారు. అన్నము బట్టవిషయములో, మహమ్మదీయమతములో చేరి [illegible] ఉరకకూ [illegible] అమాత్రము [illegible] ఇప్పుడున్న [illegible] చేతుండి మాలివారి చేతికి [illegible] న్నారు. కొని మహమ్మదీయమతప్రచారకులు అమాత్రముతో నిరుత్సాహులుకాక [illegible] లిఖితప్రమాణపత్రముల [illegible] ఏద్దన [illegible] లేదనుచు; [illegible] మప్రచారమును జయప్రదముగ సాధించుటకై సర్వయత్నములు [పోలీసు [illegible] కూడ] చేయుచున్నారు.

ఈవిధముగా [illegible] తాలూకాలో చేరిన [illegible] మునూరు [illegible] లోనున్న దుగిపల్లె గ్రామములోను, తర్వాత ముప్పారం గ్రామములోను జరిగినట్లు విశేషకిఋ్వయమ్మా ఆ గ్రామమునకు పోయి మా అమాదుగులవల్ల వినినాడట.

దుగిపల్లె

దుగిపల్లెకువారు [illegible] రోజున ఉదయమునపోయి మాలమాదుగుల విచారించెను. ఆ గ్రామములో సుమారు [illegible] మంది స్త్రీపురుషులు అదిహిందువులుగలరు. వారలవద్దకు మహమ్మదీయమత ప్రచారకులు మొదటవచ్చి మహమ్మదీయమతములో కలియుటకు లిఖితనా [illegible] దిసోయి. మరలవచ్చి మతము [illegible] అమత ప్రచారకులతోపాటు [illegible] వచ్చి మహమ్మదీయ [illegible] బోధించిరట. ఈవిషయ [illegible] ఆర్యసమాజప్రచారకుని తో చెప్పుచు గ్రామములు [illegible] చేయుచునే [illegible] ఆర్యసమాజ ప్రచారకులకా [illegible] గూర్చి ప్రభువుగారి ఫర్మాను, ప [illegible] పుస్తకమును పత్రముల [illegible] ధైర్యము చెప్పగా, ఆదిహిందువులు మరొకమతములో చేరమని చెప్పిరి.

ముప్పారం

ఈ గ్రామములో దాదాపు 200మంది ఆదిహిందువులున్నారు. ఇక్కడి అదిహిందువులను మహమ్మదీయమతములో కలుపుకొనుటకైవచ్చి [illegible] పోలీసు [illegible] లోనిగిరి. ఇక్కడికి ఆదిహిందువులు పిలుచుకొనిపోవడి మహమ్మదీయమతములో చేయుటకు [illegible] రబడిరి. మహమ్మదీయమతము సర్కారిమతము అందుకల్లకానిలో చేరవలసినదని ప్రచారకు లుబోధించినపుడు [illegible] పోలీసు [illegible] లో చేయుండిరి. పైగా ఆదిహిందువుల మహమ్మదీయమతములో చేరుటకు ప్రబోధించు [illegible] తెలుగుసమ [illegible] ప్రచారకులు [illegible] ఫర్మానుపత్రములని చెప్పిరట. [illegible] దిహిందువులకు మహమ్మదీయమతములో చేరక తప్పదేమోయనిపించెనట. పైగా వారిపెద్ద అపోలీసు [illegible] లోనే [illegible] టయు ఇందుకలోద్పడెనట. ఈసమాచారము ఆర్యసమాజప్రచారకుల [illegible] “[illegible] రోపత్రిక ప్రభువుగారి ఫర్మానుపత్రము [illegible] నమ్మకముగలుగునట్లు చెప్పి, వెట్టిచాకిరినిగూర్చి ప్రభువుగారొసగిన ఫర్మానువివరములను చదివి వివరించి సత్యముబోధపరచిరి. అప్పుడు ఆదిహిందువులు తమమతము వదలుట అనవసరమని తెలిసికొనినట్లు వెల్లడించిరి.


ఇవంతియును మంచి ప్రస్తుతవిశేషకియును ఆర్యసమాజప్రచారకులవారికి [illegible] మహమ్మదీయమతప్రచారకులకు అక్రియ. [illegible] [illegible] టయు, [illegible] మహమ్మదీయ [illegible] లో చేరుటకై ఆదిహిందువులకు [illegible] టయు, [illegible] ఎట్టి [illegible] లేక, ఎట్లు ఇదిఅంతయు సాధ్యమగుచున్న [illegible] శ్చర్యముకలుగుచున్నది.

పులివేట—రెండు పులుల చంపుట

[విలేఖరి]

అశ్వారావుపేట [illegible] ఆమ్నాద్.

అశ్వారావుపేటకు సమీపమునందు [illegible] మారమునలోనున్న వినాయకపురం సమస్థానములో శ్రీరాజావిజయ [illegible] బహద్దరు జమీన్దారుగారు [illegible] ఫసలీ [illegible] శార్దూలము [illegible] వేటాడుటకు దయచేసిరి. వెళ్ళిన రోజున [illegible] అనువేటాడిరి, రెండవరోజున మరల పరవ తోలించిరిగాని మొదటి [illegible] లో పులిరాదాయెను. తరువాత రెండవసారి [illegible] తోలించిరి. అప్పుడుకూడ పులిరాదాయెను. అప్పటికివారు విఫలమనోరథులయిరి. మరలమూడవ దినముకూడ పరవతోలించిరి. అప్పుడుపులిపరవలోనికివచ్చినది. గానిదెబ్బ తగిలితగులనట్లుగాయైంద సారిపోయిన [illegible] మూడవరోజున [illegible] [illegible] మరలవారి నివాసస్థానముకరిగి [illegible] యా గ్రామమునందలి తామీదారుబంగ్లాలో కొంతతడవువిశ్రమించి రాత్రి 3 గంటలకు ఏలూరుకువెళ్ళిరి.



గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ ర జ్యేష్ఠ శు॥ ౧౩

సోమవారము

క్రొత్త గ్రామోద్ధరణ ప్రణాళిక

సాధారణముగా గ్రామపునర్నిర్మాణము అనుచు, పలువురు అనలే దరిద్రులుగనుండు గ్రామజనులకు గొప్పవ్యయముచేతప్ప సాధ్యముకాని నవనాగరకపద్ధతులను నేర్పయత్నించుచున్నారేగాని ఆపద్ధతులను వారలెట్లు అవలంబించుటయని ఆలోచించుటలేదు. ఇటీవల మ. ఘ. వ. నిజాంప్రభుత్వపు కారకశాఖాధికారియగు ఫజ్లుల్లాగారు తయారుచేసి, ప్రభుత్వమువారికి సమర్పించిన క్రొత్త గ్రామోద్ధరణప్రణాళికలో అట్లుగాక "గ్రామోద్ధరణ కార్యవిధాన మంతయు సాంఘిక వైజ్ఞానికాభివృద్ధి ప్రయత్నములకు పూర్వము ఆర్థికాభివృద్ధిని సాధించవలెనను మూలసిద్ధాంతముపై ఆధారపడి యుండవలెను" అని గుర్తించబడుట సరియైన ఆస్తిభారమును సూచించుచున్నది.

ఇపుడు నిజాంరాష్ట్రమంతటను గ్రామోద్ధరణయత్నములను సాగించుటకై ఫజ్లుల్లాగారి ప్రణాళిక ఉద్దేశించబడినది. "గ్రామోద్ధరణోద్యమము (౧) సాధ్యమైనంతవరకు అనధికారులచే సాగించబడునంతవరకు, (౨) ప్రభుత్వశాఖలుచేయు నిర్మాణకార్యము ఒక ఏకముఖమున అదుపులోనుంచుకొనగల సంస్థల నాయకత్వమున సాగించబడనంతవరకు ముందు కొనసాగజాలదను విశ్వాసముచే ఈక్రొత్తప్రణాళికయొక్క అవసరమును ఫజ్లుల్లాగారు సమర్థించుచున్నారు. కాని తర్వాత చూపించబడిన వ్యవస్థలో ఒక్క గ్రామసంఘములలో మాత్రమే, సభ్యులందరును అనధికారులుగ నున్నారు, తాలూకాసంఘములలో సగముమంది అధికారులే, జిల్లాసంఘములో మువ్వాతికముప్పీసం అధికారులు. కేంద్రసంఘము సంపూర్ణముగ అధికారమయమై యున్నది. అధ్యక్షులు కార్యదర్శులు ఎన్నికవలనరాక ప్రణాళికలోనే నిర్ణీతులై యున్నారు.

ఈడన మనమునకువలయుఖర్చులమార్గము దక్కన్ న్యూసు ఏజన్సీద్వారా అందిన ప్రణాళికలో స్పష్టముగలేదు. బహుశా గ్రామసంఘసభ్యులనుండి చందాగావసూలుఅగుధనమున్ను, లోకల్బోర్డులనుండి కొంతధనసహాయమున్ను ఇందుకు వినియోగించబడునని తలచెదము. కాని ప్రణాళికనిర్మాతలు ఆదాయవ్యయ వివరములనుకూడ బయటపెట్టి ప్రజలాభిప్రాయమును ముందుగా కనుగొని నిర్ణయము చేసికొనుట మంచిదనిమాచింపుచున్నాము. ఎన్నికల పద్ధతిఉండుట కోరదగినది, కాని ఇపుడదిలేకున్నను, ప్రజల భిమానముతో వారలమన్న సేవజేయుచున్న విద్యావంతులకు కేంద్రసంఘములోను, జిల్లాతాలూకా గ్రామసంఘములలోను అవకాశముండుట చాల కోరదగినట్టిది. వారలకు ప్రజలఅవసరములలోను, కోరికలు, ఆశయములతోను సానుభూతి పూర్వకమైన సంబంధమెక్కువ, అందువలన గ్రామసమస్యల అనుభవమెక్కువ అట్టివారల అభిప్రాయములు కర్తవ్యనిర్ణయమునకుముందు ఆలోచించదగినవికావా? ప్రభుత్వమువారికి ఈసూచనవచ్చినచో, ఆంధ్రమహాసభ మున్నగునటువంటి ప్రజాహిత సంస్థల ప్రతినిధులకు తలపెటబడిన గ్రామోద్ధరణ ప్రణాళికప్రకారము కర్తవ్యములను నిర్ణయించుటలో పాల్గొనుటకు అహ్వానము రాగలదు.

మొత్తముమీద ప్రభుత్వమువారి హృదయము ఇటీవల గ్రామజనులకు సంతృప్తికలిగించవలెనని నిరంతరము తహతహపడుచున్నట్లు సూచనలు కనుపడుచున్నందుకు సంతోషించుచున్నాము. ౧౬౧౬... మంది జనులుగల ౧౩౩ పట్టణములకు ౧... జనులుగల ... గ్రామములుగల మనరాష్ట్రములో గ్రామజనులసంతృప్తి ప్రభుత్వప్రతిష్ఠకు- అందులోను గ్రామజనుల స్థితి, ఈతిబాధలచేత పంటలుసరిగాలేక, జీవనమునకై ఋణము అధికముగ చేయబడుటచే ఆర్థికముగహీనమై, అసంతృప్తి వ్యాపించుచున్నపుడు ఎంతముఖ్యావసరమో వర్ణించవనిలేదు.

శిస్తు మాఫీలు

ఇటీవల తుపాను అకాలవర్షములచే నిజాంరాష్ట్రమంతటను పంటలు పాడైపోయినవని అందుచేత యీయేడు కొంచెము తగ్గింపుచేయవలెనని శిస్తులో ప్రభుత్వమువారు ఉత్తరువుచేసిరి చెరకుపంటకు రూపాయకు ... శిస్తుమాఫీయివ్వవలెననికూడ ప్రభుత్వము తర్వుచేసెను. అవసరమైనవారికి తక్కావిఋణముల నియ్యవలెననికూడ ఉత్తరువుచేసిరి.

రైలు మార్గము గండ్లుపడుట

అతివృష్టిచే నైజాం రైల్వే మార్గములో ...రాబాదు మోరంగపల్లి స్టేషనుల మధ్య అనేకచోట్ల మొన్నశనివారము ఉదయము ౬-౩౦ గంటలకు గండ్లుపడినవి-వర్షము లేకయున్నచో ఆదివారము నాటికి రైలునిలువకుండ పోగునట్లు ఏర్పాటుచేయగలమని నైజాం రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరుగారు తెల్పినారు-ఈలోగా గండ్లవద్ద ఒకరైలునుండి ఇంకొకరైలుకు మారవలసియుండును.

ప్రభుత్వమువారి నుండి ప్రయాణవ్యయములు పొందినవారు

అబ్దుల్లాషరీఫు అనువారికి రు ౨౦౦ ను సయ్యదుల జబ్బార్ అనువారికి రు ౨౫౦ లను, ఇచ్చి స్వస్థానమునకువెళ్లుటకు ప్రధానామాత్యులవారు ఆజ్ఞాపించిరి

విద్యాసంస్థకుసహాయము

ఆంధ్రవిద్యాలయమునకు సహాయార్థమై ౯౫౦౦ లు కల్గాడ్లు విద్యాదేవిగారికివ్వుటకు ప్రభువుగారాజ్ఞాపించిరి-

బాలికల ఉన్నతపాఠశాల, సుల్తాను బజారు

వివాహ కట్నములు

శ్రీయుతులు జి- వెంటయ్య కొమిశెట్టివారలయుస్వామిగార్లు తమ పుత్రికారత్నములగు అనసూయాదేవి, పద్మావతీబాయి వివాహ సందర్భమున బాలికల ఉన్నతపాఠశాలకు ఒక్కొక్కరు రు- ౧౫౦లు చొప్పున మొత్తము రు- ౩౦౦-లు వివాహకట్నముగా దయచేసిరి-గవర్నరువారల యొక్క వ్యయముగా పాఠశాలకు వి ఎస్ ఉపాధ్యాయవర్గమును ప్రస్తుతల తాంబూలముల చే సత్కరించిరి- విద్యార్థినులకు ఐదుకసు మామిడిపండ్లను చి పెట్టిరి- ఈ యువతులు బాలిక పాఠశాలవిద్యార్థినులు మాధ్యమిక తరగతులలో జదువుచున్నారు- వివాహ సంగర్భము దీనినిగా బాలికల మనరిటులలో వారలకొనునట్లు చేయుటయేగాక ప్రజా తన సహనముక్క సత్కారము యితరులకు మార్గదర్శకముగా న.. ధనికులు- పాఠశాల స్త్రీవిద్యాభివృద్ధిని పక్షముల శ్రీయుతులు జి- వెంటయ్య కొమిశెట్టి నారాయణస్వామిగార్లకు కృతజ్ఞతను సూచించుచున్నాము-

(సం) మాడపాటి హనుమంతరావు
కార్యదర్శి-

అఖిలభారత ఆర్థికమహాసభ

అఖిలభారత ఆర్థికమహాసభయొక్క ౨౧వ సమావేశము రానున్న డిసెంబరు కడపటివారములో ఉస్మానియా విశ్వవిద్యాలయములో జరుగగలదు. మూడురోజులు సమావేశము జరుగును. సుమారు ౩౦౦ మంది ప్రతినిధులు హాజరగుదురని అనుకొనుచున్నారు. రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదర్ నవాబ్ జంగ్ గారు ప్రారంభోత్సవము జరిపెదరట

కోదండ రామారావుగారు

తామిపన్ను గురించిన శేషములను తరిచయము చేసికొనుటకు మద్రాసు, మైసూరు ప్రాంతములకు, నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ పక్షమున వెళ్లిన శ్రీయుత కోదండరామారావుగారు నగరము విచ్చేసిరి. వీరు కొలది దినములలో ఆంధ్ర మహాసభ స్థాయిసంఘమునకు తమనివేదిక సమర్పింతురు.

రాకపోకలు

సేవనిమిత్తము బెంగుళూరునకువెళ్లిన మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దరుగారు అమరాడు కిరిలేది పాదునగరమునకు విజయము చేసిరి.

నిర్మాణశాఖ చీఫ్ఇంజనీరుఅగు మౌల్వీ అహమదు మిర్జాగారు ఔరంగాబాదు, నాందేడుజిల్లాలపర్యటనకై వెళ్లిరి.

ప్రధానామాత్యులగు రైట్ ఆనరబిల్ నవాబు సర్ అక్బరునవాజ్ జంగుబహద్దరుగారు ఆగస్టు నెల మొదటివారములో హైదరాబాదునకు విజయము చేయుదురని తెలియుచున్నది.

ఉద్యోగ విషయములు

నిర్మాణశాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీరయగు మౌల్వీ మహమ్మదుఇబ్రాహింగారు, ఆసిఫాబాదు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుఅగు మౌల్వీ ఖైరొద్దీన్ అహమదు గారిస్థానములో నియమింపబడినందున పదవినిస్వీకరించి పనిచేయుచున్నారు. మౌల్వీ ఖైరొద్దీన్ అహమదు గారు నాందేడుడివిజన్ లో పనిచేయుచున్నారు

ఎడ్యుకేషనల్ బోర్డు కార్యదర్శిగా మౌల్వీ అలీఅక్బర్ గారు ఏర్పడుదురు గాన వీరిస్థానములో మౌల్వీ ఫెజొద్దీన్ గారును, వరంగల్లు సదరుమొహతెమింగా [౫౫౦—౭౦౦ జీతమున్పై] ఔరంగాబాదునకురాయచూరుజిల్లా మొహతెమింయగు మౌల్వీ మహమ్మదుఉస్మానగారును, రాయచూరు మొహతెమింపై రు ౨౫౦—౫౦౦ లు జీతముపొందుచున్న మౌల్వీ మొయినొద్దీన్ గారివిరు ౩౦౦—౫౦౦ ల జీతముపై నియమింతురు.

భువనగిరితాలూకాలో చేరిన రాజాపేటసంస్థానముయొక్క మున్సఫీ న్యాయాధికారిగారు ఆత్యవసరకార్యముచే శెలవుపొందియున్నందున ... తిరిగివచ్చువరకు భువనగిరితాలూకా న్యాయాధికారిగారే ఆసంస్థానమునకుచెందిన అభియోగములతీర్పుచేయుట ప్రభుత్వమువారంగీకరించిరి

సుంకపుశాఖలో హెడ్మాష్టరులగు మౌల్వీ మిర్జా గులాంముస్తఫా [రఫా]గారి ఉద్యోగకాలములో ఆతెరల ఫసలీయ ౧౫వతేది నుండి మరి ఆరుమాసములు పెంచిరి.

తాలూకా న్యాయాధికారులమార్పులు

మౌల్వీ ఖ్వాజా నిజాముద్దీన్ గారిని పటన్ చెరువు వరంగల్లు మౌల్వీ ఫసీఉద్దీన్ గారిని వరంగల్లునుండి ఖైర్తాబాద్, మౌల్వీ అఫ్జలొద్దీన్ గారిని హింగోలినుండి కల్మనూరు మౌల్వీ గాజీఉద్దీన్ గారిని ఖైర్తాబాదునుండి హింగోలి, మౌల్వీ సయ్యదు మహమ్మదు దస్తగీర్ గారిని కల్మనూరు నుండి జనగాము, మౌల్వీ మీర్ వాహెద్ అలీఖాన్ గారిని జనగామునుండి దేవరుద్ర, యస్ కొమరయ్యగారిని దేవరుద్రనుండి పటను మార్చిరి.


గుల్బర్గాజిల్లా మండలాధికారియగు నవాబు జహీర్ యార్జంగు బహద్దరుగారు మహబూబునగరముజిల్లా మండలాధికారపదవిని, మౌల్వీ అహమదు మొయినొద్దీన్ గారు గుల్బర్గామండలాధికారపదవిని స్వీకరించిరి

ఖజానెల్మాల్ ఉపదప్తరు (మొహతెమిం) యగు మౌల్వీ ఇనాయతుల్లాహిమార్ గారి సెలవుకాలము తీరిపోయినందున సహాయొపదప్తరుయగు రాయ్ మదన్ మోహన్ లాల్ గారివద్దనుండి తమపదవిని స్వీకరించిరి,

పెంచ్చింపు

హైదరాబాదు అమర్దాదు రెవిన్యూమిషన్ లో చాఫీస్ అరల్ శాఖయొక్క మదద్గారుయగు మాస్టర్ ముఖర్జీ, మిస్టర్ కృష్ణస్వామి మరియు డాక్టర్.జే.జేకబ్ గార్ల ఉద్యోగకాలములో మూడుసంవత్సరములు పొడిగించిరి

సార్వభౌముని పట్టాభిషేక సమయమున



హార్లిక్సు బిళ్ళల ఆహారము

హిందూదేశమునుండి, కాలనీలనుండి యితరరాష్ట్రములనుండివచ్చిన సైన్యము, వైద్యశాఖవారు, నర్సులు మొదలైనవారు పట్టాభిషేకసమయమున గంటలకొలది నిరాహారములు లేకుండిరో, నడచుచునో తమతమకార్యములను నిర్వర్తించవలసివచ్చెను. అట్టిసమయమున వారికి ఆహారము తీసికొనుటకుకూడ వ్యవధిలేకుంటచే ప్రపంచమునందు ప్రఖ్యాతిగాంచినహార్లిక్సు వారు బిళ్లలరూపములో తయారుచేసి వారికాహారముగాయిచ్చిరి- వాటిచే ఆహారముగాగొని, వారు తమ విద్యుక్తకార్యములను నిర్వహించగలిగిరి-

౨౧ వ ఆర్థిక మహాసభ

హైద్రాబాదు, అమర్దాద ౧౬ -

అఖిలభారత ౨౧వఆర్థికమహాసభ యీసంవత్సరము విద్యాపీఠమువారిఆహ్వానముచే డిసెంబరునెలవరుసగా మూడురోజులు జరుగుననియు, యిందు ౩౦౦ మంది భారతదేశ ప్రతినిధులు ఆంగ్లేయసైంటిస్టులుపాల్గొందురు. ప్రధానామాత్యులవారు ప్రారంభోత్సవము జరిపెదరు-

నిర్మాణములు

హైద్రాబాదు- కరీంనగరము (హైద్రాబాదు జిల్లా) రోడ్డుపై మెటల్ అంచాకై రు ౫౩- వేలు హైద్రాబాదు—కరీంనగరము [మెదకుజిల్లా] రోడ్డు మెటల్ అంచాకై రూ- ౨ లక్షల ౧౯ వేలు, హైద్రాబాదు- హనుమకొండ (వరంగల్లు జిల్లా) రోడ్డు మెటల్ అంచాకై రూ ౩౯ వేల ౩౫౦ లును, మరియు బీదు జిల్లాలో నిమాంజీరసహాకారనుండి బూదివేవగాన్ వరకు రోడ్డునిర్మాణముకై రు ౫ లక్షల ౫౦ వేలు ప్రభుత్వమువారంగీకరించిరి.

వివాహమహోత్సవము

౧౨ అమర్దాదు ౧౩౪౬ ఫ. తారీఖున దోమకొండ సంస్థానాధీశ్వరులగు రాజా రామేశ్వరరావు బహద్దరుగారి పుత్రికారత్నముయొక్క వివాహమహోత్సవము జన్ బాగు (ట్రేషరీరోడు నాంపల్లి)లో అతివైభవముగా జరిగినది చాలామంది గొప్పవారు పాల్గొనిరి వారిలో కొందరినామములు.

౧ నవాబు సాలారుజంగు బహద్దరు
౨. నవాబు రహమతుయార్జంగు బహద్దరు
౩. నవాబు ఆగాయార్జంగుబహద్దరు
౪. రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఒ. బి. ఇ. స్పెషల్ ఆఫీసరు
౫. ఆలీజనాబు వెంకటలక్ష్మారెడ్డిరుక్నె
౬. నవాబు సుల్తాన్ యార్జంగుబహద్దరు
౭. మౌల్వి మొయినుద్దీన్ అలీఖాన్ సా॥ నాజిం కరోడ్గిరి
౮. మౌల్విగాసు మొయినుద్దీన్ ఖాన్ సా॥ నాయబునాజిం
౯. మౌల్వి సయ్యాను బదురుద్దీన్ సా॥ నాయబు మొహతెమగిమాల్
౧౦. డాక్టరు లతీఫసయ్యదుసా॥
౧౧. మౌల్వి అబ్దుల్ రహమాన్ ఖాన్ సా॥ ప్రొఫెసరు
౧౨. మౌల్వి ఖుర్షీదలీసా॥ ముస్తాంతాలుక్దారు
౧౩. బి రంగారెడ్డిగారు
౧౪. మహారాణిగారు గద్వాల
౧౫. మహారాణిగారు అమరచింత
౧౬. పాపన్నపేట రాజాగారు
౧౭. రాజాగారు షోలాపూరు
౧౮. పండిత పాండురంగరావుజోషి వకీలు
౧౯. పండిత వినాయకరావు బారిస్టరు
౨౦. పండిత శంకరరావు బారిస్టరు
౨౧ పండిత శ్రీధరనాయకు బారిస్టరు
౨౨ పండిత జనార్దనరావు దేశాయి వకీలు
౨౩. పండిత రామాచారిగారు వకీలు

మొదలగువారు చాలామంది పాల్గొనియుండిరి.

౩౫౭ వార్తాపత్రికలు ౨౯౪౯ క్రొత్తగ్రంధములు

మదరాసు రాష్ట్రము యొక్క గతసంవత్సర స్థితి

౧౯౩౫-౩౬ చెన్నపట్నం రాష్ట్ర పరిపాలనా నివేదికలోనుండి యీక్రింది విషయములు గమనించదగినవి.

రాజధానిలో ౩౫౭ వార్తాపత్రికలు ప్రచారములోనున్నవి, మదరాసు నగరములో ౧౨౭ ప్రకటితములు, ఇందులో ౬౯ ఆంగ్లమునగలవు- ౧౩౬ అరవమున, ౬౬ తెలుగున, ౨౦ కన్నడమున, ౧౨ మలయాళమున ౧౬౭ ఇతరా ఉర్దూ మున్నగుభాషలందుగలవు. ౩౭ ద్విభాషయందును, ౪ త్రైభాషికములుగను ప్రకటింపబడుచున్నయవి అరవభాషలో ఎక్కువ ప్రకటితమగుచున్నవి- పెక్కు- మంది నాటకము, సినిమా గాన విషయమైపూనుకొనిరి ఇంగ్లీషుభాషలో ముఖ్యమైనపత్రికలగునవి వాటిపేరు హిందూ మద్రాసు మెయిలు, జస్టిస్,ఇండియను ఎక్స్ప్రెస్, సండేక్రానికల్ ప్రకటనము అంతరించెను- నిరుడేవలెనే ఈసంవత్సరముకూడ ఆరేడింటిని [illegible] దేశభాషాపత్రికలలో ముఖ్యమైనవి స్వదేశమిత్రన్, దినమణి [ఇండియా ఎక్స్ప్రెస్ముకనలు, ఆంధ్రవార పత్రికలు తెలుగులో ఆంధ్రపత్రిక మలయాళ భాషలో మాతృభూమి కన్నడములో విశ్వకర్నాటక అరవములో ఆనందవికటన్ ఇంగ్లీషులో మెయిలు గజిట్ చమత్కార పత్రికలు వీటి ప్రచారము హెచ్చుగనున్నది

ఈసంవత్సరము ౨౯౪౯ గ్రంథములు రిజిస్టరవి-నిందు ౩౩౯౩ గ్రంథములు జప్తైనవి పద్యకావ్యము, వైద్యము మతగ్రంథములు ప్రకటితములాయెను-౩౨౪ గ్రంథములు విద్యావిషయమై నిర్ణయింపబడినవి- సంస్కృతము, అరవము వార్తపత్రికలు కొన్ని చేర్చబడెను- పాశ్చాత్యలిఖిత పుస్తకభాండాగారమునకువచ్చెడి వాటిసంఖ్యతగ్గను-వైద్యగ్రంథములే ఎక్కువగా చూడబడెను

యూరపీయ మోటారు డ్రైవరు పొగరుబోతుతనమునకు శిక్ష

పొగరుబోతుగాను, అజాగ్రతగాను మోటారు నడిపిననేరమునకు కలకత్తారాజధాని ప్రధాన మేజస్ట్రేటు ఒ.సి. అప్పు (యూరోపియన్) అనువానికి నాలుగు నెలలు కఠినశిక్షయు, రు ౧౦౦౦ జరిమానా లేక ౩ నెలలు ఖైదువిధించిరి

మార్చి ౨౦ తేది సిరోమొయిరోడ్డున ముద్దాయి రిక్షాతోడి కొడవ రిక్షాసులాగువానికిబలమైన గాయములుతగిలి తర్వాతచనిపోయెను. జరిమానా ఎంతవసూలైన అంతరిక్షాసులాగుకొని కుటుంబమునకుఇప్పింపవలెనని మేజిస్ట్రేటు ఉత్తరువు చేసెను.

అప్పటుకొంగుప్లీజింగ్ జావరపతనమప్పుడా ఉన్నదనియు, అటుతర్వాత అక్షాసులాగుకొన్ని హతప్పిపోయినదనియు ముద్దాయివాదించెను మేజస్ట్రేటునమ్మలేదు తీర్పుప్రతిని ఒకదానిని పోలీసుకమీషనరుకు పంపవలెననియు, కమీషనరు స్థానికప్రభుత్వముతో ఆలోచించి ముద్దాయికి శాశ్వతముగా మోటారుడ్రైవింగు లైసెన్సు లేకుండా చేయవలెననియు మేజస్ట్రేటు ఉత్తరువుచేసిరి. జామనావనతేది ప్రభువుల సభలో సివిలులిస్టుబిల్లు ఆమోదింపబడెను.

తాటస్థ్య సంఘములో ఇటలీ జర్మనీలు చేరుట

ఇంగ్లండు ఫ్రాన్సుఇటలీజర్మని ప్రభుత్వములు ఇకమీదట తాటస్థ సంఘ సమావేశములందు పాల్గొనెదరనియు, కొపలా నీక్-మునందు పాల్గొనెదరనియు తాటస్థ్యసంఘపు అధ్యక్షుడు తెలిపినది,

స్పెయినులో ఇరుపక్షములకు విమానముల నష్టి

లండన్ జూన్ ౧౬ -

నేటిదినము ఈడెనుగారు కామన్సుసభలో మాట్లాడుచు స్పెయినులో రెండుపక్షములవారికి ఇతరదేశములనుండి విమానములు నష్టయిచేయబడుచున్నవనియు, తాటస్థ్య సంఘమువారు యీనష్టమును అడ్డగింపజాల కున్నారనియు చెప్పిరి

బెంగాలులో పరిశ్రామికాభివృద్ధికి ౫ ఏండ్ల ప్రణాళిక

కలకత్తా జూన్ 16

బెంగాలులో పారిశ్రామికాభివృద్ధికై ౫ సంవత్సరముల ప్లాను తాత్కాలికము తనచే విచారింపబడుచుండెనని స్టేట్సుమెన్ పత్రికా ప్రతినిధితో ముచ్చటించుచు తాత్కాలిక పారిశ్రామిక శాఖామంత్రి డక్కానవాబు చెప్పెను రాష్ట్రములో వివిధరకముల పరిశ్రమల ఉత్పత్తి, విదుదల విచారింపబడుచున్నదనియును చెప్పెను. పెద్దపరిశ్రమలకు ద్రవ్యసహాయము చేయబడును. చిన్నపరిశ్రమలు గృహపరిశ్రమలు పారిశ్రామికశాఖవారి బాధ్యతగానుండవలెనని ఆయనచెప్పెను. చిన్నపరిశ్రమలకు సహాయము స్టేటు ఎయిడ్ ఇండస్ట్రీసు అక్టుద్వారాను, ఇండస్ట్రియల్ క్రెడిట్ కార్పొరేషనుద్వారాను జరుగును. మార్కెటింగుబోర్డువారు అమ్మకమునకు సౌకర్యము లేర్పరతురయని యూహింపబడుచున్నది

పంజాబురాష్ట్రములో గ్రామములకు వైద్యసహాయము

సిమ్లా జూన్ ౧౦-

పంజాబురాష్ట్రములో గ్రామములకు వైద్యసహాయమును విస్తరింపచేయుటకు పంజాబుమంత్రులు ఆలోచించుచున్నారు ఈవిషయమై నేడొకపథకమును- ప్రభుత్వవైద్యాలయములలో పనిచేయు వైద్యులు గ్రామములకు పోయి, ఆరోగ్యపరిస్థితులను, పారిశుద్ధ్యమును పరిశీలించుటకు వైద్యసౌకర్యములు ఏర్పడునటుల చేయుపద్ధతి నవలంబించదలచిరి పరిశీలనాగను ఇట్టిఏర్పాట్లు మొదటకొన్నిప్రదేశములందే ప్రారంభించబడును. ఇది ఫలవంతమైన క్రమముగ రాష్ట్రమునంతటను విస్తరింపచేయును.

స్పెయిను తాటస్థ్యసంఘమునకు రషియా ఆక్షేపణ

లండను జూను ౧౦

స్పెయినుసముద్రమునందు కొపలాకొ- స్టీమరులకు రక్షణ యొసంగుటకుపూర్వక చర్చలు తాటస్థ్యసంఘము పూర్తిసమావేశములందు జరుగవలెనుగాని, ఏనలుగురో నిర్ణయించరాదని రషియాఆక్షేపించుచున్నది- తాటస్థ్య స్థాయిసంఘాధ్యక్షునికొక లేఖ వ్రాసినది-

స్పెయినుసముద్రములో విదేశయుద్ధ నౌకల సంరక్షణ

లండన, జూను ౧౦

స్పెయినుసముద్రమందు విదేశయుద్ధనావల సంరక్షణవిషయమై బ్రిటనుప్రభుత్వము వారు గావించిన సూచనలను జర్మని,ఇటలీ ప్రభుత్వములు అంగీకరించినవి- ఆమోదించెదరని తెలియుచున్నది-

మితవాదుల సలహాలు

పూనా జూన్ ౧౩

కాంగ్రెసువారు మంత్రిత్వములను నిరాకరించుట శోచనీయమనియు "ప్రజలస్థితిగతులను బాగుపరచుటకును, శాసనమునుఅమలు చేసి దానిలోనిలోపములను ప్రత్యక్షముగా లోకమునకు చాటుటకును కాంగ్రెసువారు మంత్రిత్వములను అంగీకరింపవలెననియు నేటి సాయంకాలము యిచ్చటసమావేశమైన నేషనల్ లిబరల్ ఫెడరేషన్ కార్యవర్గమువారుతీర్మానించిరి

రాజ్యాంగశాసనము దేశములో నన్నిపక్షములవారికిని అసంతృప్తికరమగుటచే యిట్టిహామీలను కోరుటకు కారణమేర్పడెననియు, కాంగ్రెసువారుకోరినది అనేక వ్యాఖ్యానములకులోనయ్యెననియు, గాంధిగారిక్రొత్త ప్రకటనవలన యిరుపక్షములవారును ప్రీతిభావమును తెలివితేటలను ప్రదర్శించుచో రాజీకుదురునవకాశముకలదనియు సభవారుతలచిరి

నిర్బంధశాసనములను రద్దుచేసి, రాజకీయ ఖైదీలను విడుదలచేయుటయును ౖ రాష్ట్రములోను చర్యగైకొనబడవలెనని సభవారు అభిప్రాయపడిరి

సభవారు జాన్జిబారు భారతీయ సమస్య, మలయాలో భారతకార్మికులసమస్య, సింహళములో భారతీయులసమస్యలను విచారించి ఈ దేశములలో భారతీయులక్షేమమును రక్షించుటకు ప్రభుత్వమువారు తగినచర్యగైకొనవలెనని కోరిరి.

ఆంధ్ర కళాపరిషత్తు నిషేధించిన గ్రంధములు

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సి. డి. ఎస్-చెట్టిగారు యిట్లు ప్రకటించుచున్నారు- బ్రిటిషుఇండియాలోనికి ఇండియాప్రభుత్వమువారు ఈసంవత్సరపు ఉత్తరువు నెం /01., ప్రకారము నిషేధింపబడినపుస్తకములు ఆంధ్రవిశ్వవిద్యాలయ గ్రంథాలయమునుండి తొలగింపబడినవి.

రాజకీయములపై వైస్రాయిగారి మౌనముద్ర

త్వరలో తొలగనుండుట

సిమ్లా జూన్ ౧౫

ఈ నెల ౨౨వ తేదీ మంగళవారము ఉదయమున వైస్రాయి దీర్ఘ సందేశ మొసగును ౧౯౩౭ ఏప్రిలు నెల మొదటి తేదీనుండి యిప్పటివరకును యిండియాలో జరిగిన రాజకీయ వివాదము లను గూర్చి యీ ప్రకటనలో సింహావలోకన మొనరింపబడును

౧౯౩౭ మార్చిలో ఢిల్లీలో సర్ మెకెంజీ దాదాభాయిగారు విందు చేసినపుడు మాటలాడినది తప్పు ఇంతవరకును వైస్రాయిగారు రాజకీయము లనుగూర్చి మాటలాడియుండలేదు

ఇదివరకు జట్లండు ప్రభువును, ఒట్లరుగారును మొన్న పార్లమెంటుసభలో లాన్సుబరీగారికి ప్రత్యుత్తరమిచ్చుచున్నప్పుడు ప్రభువు తెలిపినవిషయములకు విరుద్ధముగా లినులిత్గో ప్రభువు రేమియును తెలుపడు

రాష్ట్రములలో గవర్నరులకును, మంత్రులకును ఉండవలసిన సంబంధములవిషయమున కలిగినసంశయములన్నిటిని రాజప్రతినిధియిపుడు తొలగించును,

"దేశములోని కోట్లకొలది ప్రజలకు మేలు కలుగవలెను బ్రిటనుఇండియాదేశములకు స్నేహత్వము వృద్ధిపొందవలెను" అనియిటీవల గాంధి మహాత్ముడు తెలిపియుండుటచే ఇండియాలోని ప్రభుత్వాధికారులు దాపరికము లేకుండ తమ అభిప్రాయములను వెల్లడించి కాంగ్రెసువారితో కలిసిపనిచేయుటకు దొరతనమువారు సిద్ధముగా నున్నారని ప్రకటించుటకు తగినఅదనిపుడు కలిగినదని లినులిత్గో ప్రభువు యిపుడు నిశ్చయించెను

కాంగ్రెసువారు పదవులను స్వీకరించి బాధ్యతవహించి ప్రజలకు మేలుకలుగచేయుటకు చట్టములో నున్న అవకాశములన్నిటిని పూర్తిగా నుపయోగించుకొనవలెనని రాజప్రతినిధి కాంగ్రెసువారిని కోరును.

వైస్రాయిప్రకటన యీ నెల ౨౨వ తేదీని వెలువడునని యిపుడు తెలిపినందున భారతకాంగ్రెసు కార్యసంఘసభ ౨౨వ తేదీకిబదులచే జరుగునుగాని యీలోగా జరుగదు ఈ నెలకడపటివారమునగాని, జూలై మొదటివారమునగాని జరుగును. ఉప్రము రాజప్రతినిధి ప్రకటనలోని విషయములనుగూర్చి భారత కాంగ్రెసు కార్యసంఘసభలో సాకల్యముగా చర్చింపబడును.

భారతీ తీర్థ మహోత్సవము

శ్రీభారతీతీర్థ [Andhra Research University] వారి ఉత్సవము ఈజూన్ తే ౨౩—౨౫ దీలలో విశాఖపట్నంటవునుహాలులో శ్రీశ్రీశ్రీ కులపతి (Chancellor) జయపురాధీశ్వరుల యాధిపత్యమున [illegible] కవులు పండితులు గాయకులు వివిధములగు దేశీయ విద్యాకౌశలము జూపగలవారు ఈసభలలో ప్రతి సంవత్సరమున వచ్చి తమవిద్యాకౌశలములను జూపి తగ్గ మూలను విద్యాధికు గౌరవముల నందుచున్నారు [illegible] రాజ్యమందలి యాంధ్ర ప్రముఖులను [illegible] ఆహ్వానించుచున్నారు. ఉచిత భోజనములు బసలు [illegible] పదంచ్చ ప్రజలు వచ్చి పాల్గొనుటకు సౌకర్యములు [illegible] సంనుంచి యేర్పరిచినారు నైజాములో శ్రీశ్రీశ్రీ మహారాజా కిషన్ ప్రసాద్ బహద్దరు [illegible] శ్రీ [illegible] సుబ్బారావుగారు [illegible] H. E. H. నైజాము ప్రభువుగారి [illegible] గౌరవముతో ఈ సంస్థ [illegible] నియున్నారు—[నైజాం ఆంధ్ర విద్వత్ప్రతినిధులు దయచేసి ప్రార్థితులు—

బ॥ శేషగిరిరావు

రిజిస్ట్రారు తీర్థ ప్రధానిశేఖర

మంత్రుల బర్తరఫుమర్తులో రహస్యము

గాంధిమహాత్ముని వచనమునకు డాక్టరు పట్టాభిసీతారామయ్యాగారి భాష్యము

మచిలీపట్టణము, జూను ౧౭

ఆంధ్రపత్రిక విలేఖరికి డాక్టరు పట్టాభిసీతారామయ్యాగారీక్రింది వివరణ తెలిపిరి—

"మంత్రుల రాజీనామానియ్యవలెనని గవర్నరులు ఆజ్ఞాపించవలెను అని మహాత్ముడు తనకడపటిసూచనలో తెలిపెను అందులోనున్న విశేషమేమి అని కొందరడుగుచున్నారు మంత్రులపక్షమునకు చేరినవారు అసెంబ్లీలో మిక్కిలి హెచ్చుమందియుండుటవలన వారు రాజీనామానియ్యనీలులేదు వారిపక్షమువారిసంఖ్య తక్కువైనపుడుమాత్రమే వారు రాజీనామానియ్యగలరు గవర్నరులు తమప్రత్యేకాధికారము లను ఉపయోగించకోరినపుడు బాధ్యత గవర్నరులదేగాన వారు మంత్రులను ఎర్తరఫు చేయవలెను మంత్రులపక్షము హెచ్చుగానున్నపుడు వారు రాజీనామా నియ్యవక్కరలేదను విషయమున గ్రహించినచో దీనిలోగలవిశేషము బోధపడును.

"గవర్నరులకును మంత్రులకును అభిప్రాయభేదములు కలిగినపుడెల్ల మంత్రులు రాజీనామా లనియ్యనక్కరలేదు" అని జట్లండుప్రభువుగుడిచెను ఇదిఆచరణకుపనికిరాదు ముఖ్యవిషయములలో అభిప్రాయభేదము కలిగినపుడు మంత్రులు తమఆత్మగౌరవమును కాపాడుకొనునిమిత్తము రాజీనామాలనియ్యవలసియేయుండును "ఈవిషయమున నేను మీతో ఏకీభవింపజాలను. గాన దీనినివదలి వేయుడు" అని గవర్నరు మంత్రులతో చెప్పినపుడు అది ముఖ్యవిషయమని మంత్రులుతలచినయెడల దానిని వదలివేయుటకుమంత్రులంగీకరింపజాలరు అపుడువారు రాజీనామాలనివ్వెదరు వారంగీకరించినను అంగీకరించకపోయినను గవర్నరుమాటయే నెగ్గును ఇదియే జట్లండుప్రభువుగారు తెలిపినవిగయము

బడిపంతులమ్మల దెబ్బలాట

హిందుబాలికలకు క్రైస్తవ ప్రధానోపాధ్యాయిని పప్పుబెల్లాలు పంచుటవల్ల

లూధియానా, జూన్ ౧౦—

ఒకబాలికోన్మాధ్యమిక పాఠశాలలో పట్టాభిషేక సందర్భములో బాలికలకు మిఠాయి పంచిపెట్టుచున్నపుడు తగివులాడుకొని ఇద్దరుబడిపంతులమ్మలు కొట్టుకొనిరి పట్టాభిషేకమువాడిపాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగానున్న క్రైస్తవ స్త్రీ బాలికలకు పప్పుబెల్లములు పంచిపెట్టుచుండెను ఆబడిలోనే పంతులమ్మగానున్న ఒకహిందూ స్త్రీ అట్లుపనికిరాదని అడ్డుపెట్టెను వారిద్దరును గట్టిగాఅట్టుకొని చివరకు కొట్లాటలోనికిదిగిరి ఇరువురకును దెబ్బలుతగిలినవి ఇరువురును డాక్టరు సర్టిఫికేటుతీసికొని పైఅధికారులకు వ్రాసికొనిరి చివరకు ఇదివిచారించుటకు మునిసిపలు కమిటీవారొక విచారణసంఘము నేర్పరచిరి అసంఘమువిచారించి అప్పుస్వతీ మొదలగువిషయములను గుర్తించి ప్రస్తుతములో ఇద్దరుపంతులమ్మలను ఉద్యోగములనుండి తొలగించుటకు నిర్ణయించిరి ప్రధానోపాధ్యాయిని [illegible] రాజీనామా యిచ్చెను

క్రొత్తపట్నం కేసులో అందరికిని శిక్ష

తెనాలి, జూన్ ౧౭—

తెనాలి సబుడివిజనుమేజిస్ట్రేటు నేడుక్రొత్తపట్నంకేసులో తీర్పు చెప్పెను

[illegible] శాసనసభ సభ్యులను గూడ కోర్టులోనికి రానియలేదు

[illegible] సత్యనారాయణగారికి ఆరునెలలశిక్ష ౧౦౦ రూపాయల జుర్మానా,

[illegible] సత్యనారాయణగారికి ఆరునెలలశిక్ష ౨౦౦ రూపాయలు జుర్మానా

తక్కినవారికందరికి ఒక్కొక్కరికి ఆరునెలలశిక్ష మూడురూపాయల జుర్మానా

జుర్మానా చెల్లించనివారందరు మరియొక వారము చెరసాలలో నుండవలెను

అందరికి వికల్పనే యియ్యవలెననితీర్పులో నున్నది. —ఆంధ్ర

రషియా ప్రభుత్వ—పై కుట్రలు

మాస్కో జూన్ ౧౫—

పోలండు సరిహద్దులయందున్న సోవియటు రిపబ్లికునందలి ఒకరాష్ట్రమగు వైటురష్యాలో ప్రధానమంత్రి, ఉపమంత్రులు, కమ్యూనిస్టు కేంద్రసంఘపుసభ్యులుఅందరుటాట్స్కీపక్షము వారితో చేరి (కుట్ర)సలుపుచుండినట్లు సోవియటు ప్రభుత్వమువారు వారినందరిని అరెస్టుచేసిరి విశ్వసనీయవర్తమానము [illegible] పత్రికలు, పట్టణమ

తుర్కీలో ప్రతి కూలుర తిరుగుబాటు

సైనికులు అణచివేయుట

ఇస్టాంబులు జూన్ ౧౫

తుర్కీలో డెరిసహారింత్యమునందలి కుర్ద్ జాతివారు ఎదురుతిరిగిరి—పూర్వాచార పరాయణులగుటచే ప్రభుత్వమువారిసంస్కరణ విధానమునకిష్టపడకుండిరి వీరినిఅణచుటకై ప్రభుత్వమువారు కొన్నివిమానములను అనేకమంది సైనికులనుపంపిరి—సైనికులు ఆతిరుగుబాటును ఈసంఘర్షణమున కుర్దుజాతివారిలో మరణించినవారి సంఖ్య గాయములు చెందినవారిసంఖ్య దాదాపు ౫ వేలుగనున్నది—ప్రభుత్వసైనికులలో ౧౩ మంది మరణించిరనియు ౧౫మందికి గాయములుతగిలినవనియు వార్తవచ్చినది

[illegible] పాడు చేయు ప్రయత్నములు చేసెను

ట్రాట్స్కీఅనుచరుల కుట్రలచే మాస్కో మోటారు పరిశ్రమలకు సంభవించినపోయిన—మాస్కోనగరమునందున్న స్టాలిను ఫాక్టరీలో కొన్నిదినములనుండి ఒకమోటారుబండియైనను తయారుకాలేదు— ఇంతకుముందు ఈ ఫాక్టరీలో దినమునకు ౧౫ మోటారుబండ్లు ౨౧౦ మోటారులారీలు తయారు చేయుచుండెను

ఇష్టా గోష్ఠి

—అంగీరసుడు

పట్టాభి గిరిగార్లు

డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య గారు, వి వి గిరిగారు యిద్దరలో వారివారి భావానుసారముగా ప్రత్యేకఉద్యమములలో మండిచినవారు పట్టాభిగారు గాంధీతత్వము ననుసరించురాజకీయవేత్త గిరిగారు అఖిలభారత రైల్వే పనివారలనునడిపించు కార్మిక నాయకుడు పట్టాభి గారింక క్రోత్రియవాదియుంటే మొన్న మొన్నటివరకు అయినఘోటో పత్రికలో తిరిగినాటకు—కాదు చివరకు అతడియుంటేనుండి తిరిగినాట లైనను పత్రికలవారికి వీలు కలిగియుండలేదు, గిరిగారింక నియమములనగా ఆక్షేపనివారలయుద్యమముతప్ప యితర విషయములందదుగు పెట్టనని మొన్నటివరకు ధిక్కరించి పోగించుకొన్నవారు కానియామధ్య యుద్ధరుపీఠివిపడ్డారు పట్టాభిగారు కాంగ్రెసు స్వర్ణోత్సవసంచిక వ్రాసినతర్వాత కాంగ్రెసులో ఆయనకు పెద్ద గౌరవముజరుగకపోగా కార్యసంఘములోకూడ స్థానమివ్వకపోవుటచేత నాయకత్వముపై తిరస్కార(యివిదరలో)లేని పట్టాభిగారు అహంకారపూరితులై అన్ని సభలకు అధ్యక్షతవహింప ప్రారంభించిరి సంస్థానప్రజలసభలో మొదలి రాజకీయసభలు, ఇన్స్యూరెన్సు సభలు కోఆపరేటివుసభలు —యివియనియనేల ఏవిధకార్యానికైనా అవధానసిద్ధముగుచున్నారు గిరిగారుకంటే అయనభగ్గీలపెంటికి ఎన్నుకోబడినప్పటినుండి—మరీ బాబ్బిలిరాజానోడించి మద్రాసు ఎస్సెంబ్లీకెన్నికైనప్పటినుండి ప్రతిపక్షమువచ్చి అగ్రాసనాధిపత్యమువహించుచున్నారు మహా ప్రజ్ఞాశాలురైన పట్టాభిగిరిగార్లు యీయుత్సాహమును నిలుపుకొన్నచో అఖిలభారతములో వీరికి ప్రముఖస్థానముతప్ప ఎక్కడయుండి ఖ్యాతి గాంచగలరు

* * * *

ఆంధ్రదేశములో అందరునాయకులేలని ప్రతీతి, ఒకరినాయకత్వమునంది అనుసరించువారు తక్కువ ప్రకాశంపాంటుయాదులు ఎంతసమర్ధులైన నాయకులైనను వారిపలుకుబడి దాంతరకుమితించినదనిచెప్పవచ్చును బహుశః త్వరలో ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెసు సంఘ యీనాయకత్వమునుండి వారువిరమించవలసిన సమయముసమీపించుచున్నది ఆంధ్రయువకులలో క్రమశిక్షణలోత్తిగాలేదని చెప్పవలని వచ్చుచున్నది ఈమధ్య సంభవించినకొలాలగాకూడ యిట్టే ఆంధ్రయువక సామ్యవాదులనుగురించి అభిప్రాయమిచ్చియుండిరి కానిమొన్న ఒంగోలులో సమావేశమైనఆంధ్రకాంగ్రెసు కార్యసంఘమువారు క్రొత్తపల్లి లాంఛనప్రయోగమును నిరసించిరేకాని అనుయాయులను సత్యాగ్రహమొనర్చుటతప్పని ఆక్షేపించిరి వీనిపైయువక కాంగ్రసుకు కలిగినదినమే ఆంధ్రయువకుల సామ్యవాద భావములతో పెద్దలుఏకీభవించినను ఏకీభవింపకపోయినను కార్యసంఘములో వారుచేసినఆక్షేపణ సరియైనదికాదు ఈ తీర్మానముతో ప్రభుత్వమునకుఎంతో తోడ్పడు యిచ్చినట్లయినది పర్యవసానములో నాయకులలో రాజకీయదూరదృష్టిలేదు యువకులక్రమశిక్షణదక్కువైనదిఅని చెప్పవలెను

* * * *

మద్రాసురాష్ట్ర ప్రధానమంత్రి (ఆపాదితు) సర్ కూర్మావెంకటరెడ్డినాయుడుగారీమధ్య తూర్పుపశ్చిమ గోదావరిజిల్లాలలో పర్యటనగావించిరి తమనాయకత్వముయింకా కోరినవారలలో నిలుపుదలకు దృఢవిశ్వాసముతో నున్నట్లు యీసంచారములోకన్పించినది. తూర్పుగోదావరిజిల్లాలో మాటిమాటికి జనసరణ్య తెలగాలు (కాపులు) ఆంధ్రదేశ వివాహమునందు బంధువులలో నున్నవారందరికి యీయుదంతమునందుగా ప్రత్యేక తెలగప్రజాప్రాముఖ్యమున్నచోటునందే వారికి సహాయకములైనట్లు కౌశలముచూపిరి. గోదావరి

లో పూర్వులలోగొప్ప ఉపన్యాసమిచ్చిరట పూర్వ తెలగాలకేంద్రము తూర్పుగోదావరిజిల్లా పాలకొల్లు గాడవిల్లిలో 'ఇంగ్లీషు ఉపన్యాసము' విచ్చిరట పట్టుమని పదిమందియైనను ఇంగ్లీషు చదివినవారులేని గాడవిల్లిలో సర్ కూర్మాగారు ఆంగ్లములో ఉపన్యసించిరట సభాసదులలో కొయ్యమందికి పంచములు "గవర్నరు గారొచ్చినారు పావకొలిస్తారు"ని వారు లిపిసించుకొనిరట— రెడ్డినాయుడుగారు ఆంధ్రమున గొప్పవక్త కాని ఆంగ్లోపన్యాసముతో కానివారికిచెవిని బడదమకొనికోలేరు— తర్వాత ఉపన్యాసములో వారికార్యక్రమమును వివరించిరట— తనస్వంతపార్టీయగు ? పీపుల్సు పక్షముచే విశాకరింపబడిన ప్రధానమంత్రి ప్రజలకేమేమి చేయగలరో—

* * * *

జట్లండు ప్రభువు ఉపన్యాసము పట్టాభికి మురారీముఖ్యకవనా ఎట్లుండెనో బాపిరిదానిపై గాంధీమహాత్ముని (రాజాజీ ద్వారా) అభిప్రాయప్రకటనము— అందు వివరించిన జట్లండు ఉద్దేశములో కానిదివరలో చెప్పినదానికి అర్థము చెప్పుచూ "గెంకోయిచ్చిరండి"కటువుమి దినిపైన ఇంకనే రాజగోపాలాచారిగారు గర్వాధారంపెట్టికొనుట యిట్టేకమునుమాపుచున్నారు— ఎప్పుడు ప్రధానమంత్రిపదవులనే ఉబలాటపడి అయనలోగోచరించుచున్నది— ఇందుకు తనవిద్యాంసుడు గాంధీగారికికూడా యీగోడలో విడంబుచున్నారు— రాజాజీకి ఒక్కరాజకీయ రహస్యము తెలియదుకాబోలు— ఇంగ్లీషువారు సాధారణముగా మనకులోంగెదరా? ఐతేపోలో వారొకరిణము (సంగ్రామమునందు) ప్రమాదకరమగునన్నచో ఇండియాలో వార్తమునకుప్పుట్లు రాజకీయవాటుకమాటించెదరు— ఐతేపోలో పేరుపత్తమగానున్నచో భారతీయులతో రెండొకటి వాక్యములతో "స్వరాజ్యము" "రక్షణమే" ప్రసాదించుకట్లు లాలనచేయుదురు—

బీజ్ బంద్

మద్రాసు ఆర్యవైద్యాశ్రమంవారి ప్రసిద్ధికెక్కినమందు.

నీరయిన వీర్యమును గట్టిపరచును నపుంసకత్వమును తొలగించును. సంసారసుఖమునిచ్చును. పరీక్షించినతెలియగ చేయును.

20మాత్రల సీసా1కి రు2-8-0 అ కి.చార్జీలేదు.

ఆంధ్రశ్రీకంపెని

౧౫౫౫ ఇస్నామియాబజారు

హైదరాబాదు-దక్కను

ప్రసిద్ధ లోకామయహారి కస్తూరి మాత్రలు

దగ్గు, జ్వరము, తస్నపుగాలకు చాల ఉపయోగకరము

సీసాకు రు ౦-౮-౦

శ్రీ సీతారామ ఔషధాలయం

ఏజంట్లు —చక్లాలు బాజార్ యుగాల్ అత్తరు వ్యాపారులు హైదరాబాదు దక్కను

స్పెయినులో యుద్ధము

బిల్బో జూను ౧౧

బిల్బోనగరమును తిరుగుబాటుదారులస్వాధీనమొనర్చుకలయునవియు రేపు పగటిముసనములవచ్చి నగరముపై బాంబులనువేసి గోర్నికనగరమువలెనే ఈనగరమునుకూడ విధ్వంసమొనర్చునవియు బెదిరించుచు తిరుగుబాటుదారులు బాస్కుప్రభుత్వమువారికొక సందేశమంపిరి—

పారిసు జూను ౧౧

గుడెలజరంగమున అరగనుతోడు సమీపమునయున్న తిరుగుబాటుదారుల సేనలను ప్రభుత్వసేనలు ఎదిరించినవనియు కాని ప్రభుత్వసేనలు ఓడిపోయినవనియు వీనిలో ౫౦౦మంది సైనికులు మరణించిరనియు వార్తవచ్చినది—

వలెన్షియా జూను ౧౧

ప్రభుత్వవిమానములు సాల్మానగరముపై ఇటీవల బాంబులనువేసినప్పుడు నగరమునందలి సైనికకేంద్రము ధ్వంసమైనదనియు ౫౦ నావలు చెడిపోయినవనియు వార్తవచ్చినది—

లండన్ జూను ౧౧

నేటివరకు ఈడెనుగారు జర్మని ఫ్రాన్సు, ఇటలీరాయబారులతో సంభాషణలు జరిపిరి—తటస్థసంఘమున మరల ఇటలీ, జర్మని ప్రతినిధులు పాల్గొనువిషయమయి యింకను ఏమియు తేలలేదు

బిల్బో ముట్టడి

సెంటుజీన్ డిలజ్ జూను ౧౮

బిల్బోనగరమునకు ప్రక్కగనున్న లాజరిసాన్ గ్రామము తిరుగుబాటుదారుల స్వాధీనమాయెను—

జూను ౧౮వ తేది మధ్యాహ్నము బాస్కు ప్రభుత్వమువర్గము బిల్బోనగరమున సమావేశమై ప్రభుత్వస్థానమును బిల్బోనుండిమార్పరాదని తీర్మానించుకొని నగరసంరక్షణార్థమై తగుసిద్ధాంతము గావించెను—

బిల్బోసేనాని మేజరు వాటిలోగారు ఖైదు చేయబడిరి— బిల్బో సైనికఅవస్థనుండి ౪ నుర ఫిరంగులు వందలకొలది తుపాకులు ౧౫ వాగనులందుగుండుసామగ్రిని తిరుగుబాటుదారులు స్వాధీనపరచుకొనిరి— ఇప్పటికివెయ్యమంది సైనికులు ఖైదీలుగపట్టుబడిరి— బిల్బోకుసమీపమునున్న పొంటలేవియాకొండలు తిరుగుబాటుదారులస్వాధీనమైనవి— ఈకొండలవిూద నగరంగుబలం చెను—

బిల్బోపై తిరుగుబాటుదారులు౭త్తిఅధికమయ్యెను— తిరుగుబాటుదారుల విమానములపై దినమంతయు నగరముపైచుట్టును బాంబులను వేసిరి— చాలమందిమరణించిరి—

బిల్బోకేడియాపేషనుకూడ తిరుగుబాటుదారుల స్వాధీనమాయెను—

మాడ్రిదునగరమందును, చుట్టుప్రక్కలను గ్రామములందును యుద్ధముతో సంబంధము లేనివారందరిని నగరమునుండివెంటనే పంపి వేయుటకు స్పెయినుప్రభుత్వపు సేనాని జనరలు మయాజగారు ఉత్తరువులనుప్రకటించిరి—

స్పెయినుప్రభుత్వపు విదేశాంగమంత్రి వలెన్షియానగరమందున్న అన్యదేశముల ప్రతినిధులతో సంప్రదింప తీర్మానించుకొనిరనియు, రెపుబ్లికనులకు కేవలము సహాయముచేయవలయునని వీరందరకు ఆహ్వానములంపిరనియు ఒకవార్తవచ్చినది—

జూను ౧౫వతేదీఉదయము 2 గంటలకు తిరుగుబాటుదారులు ఇట్లుప్రకటించిరి —

ఇప్పటికి బాస్కుసైనికులు ౪౦౦౦ మంది ఖైదీలుగపట్టుబడిరి— బిల్బోసంరక్షణపు సేనాపతులుగావించినసేనాని కలనలు వాటిలోగారు కూడ ఖైదీగపట్టుబడిరి— జెనరలు ఫ్రాంకోగారే స్వయముగ రణరంగమున యుద్ధకార్యములను నిర్వహించుచున్నారు— తిరుగుబాటుదారుల సేనలతో దృఢ ఇతరరంగములనుండి మరికొంత సేన పంపబడినది—

౧౫ వ తేది

జూను ౧౫వ తేది బిల్బో నగరమునకు సమీపించుచున్న ౫౦ వేలమంది బాస్కుసైని

కులను ఈకొండలపై తరిమివేయవలయునను ఉద్దేశముతో తిరుగుబాటుదారులు విమానములనుండి ఈప్రాంత్యమున విరివిగ బాంబులనువేసిరి— బిల్బో ముట్టడి ప్రారంభమైనది మొదలు తిరుగుబాటుదారులు ౫౦౦౦మంది బాస్కు సైనికులను ఖైదీలుగపట్టుకొనిరి . . రియనుండి వెడలినవార్త యొకటి తెల్పుచున్నది—

అధ్యక్షుడు సీనరు అగుర్రెగారు బ్రాడ్ కాస్టు ద్వారా బిల్బోప్రజల నుద్దేశించుచు ఈక్రింది సందేశమునొసగిరి —

నగరము శత్రువులపాలు కాకుండునట్లు అన్నివిధములసంరక్షింప మంత్రివర్గమువారు ఏకగ్రీవముగ నిర్ణయముగావించుకొనియున్నారు— కావున బిల్బోప్రజల ఈనిర్ణయము ననుసరించి పట్టుదలవదలక ధైర్యసాహసములతో పోరాటము సలుపవలయునని ప్రోత్సహించుచున్నాను—

అరగానురంగమున ప్రభుత్వ వైమానికులకును తిరుగుబాటుదారుల వైమానికులకును యుద్ధము జరిగినదనియు ఇరువురు తిరుగుబాటుదారుల విమానములు ధ్వంసమైనవనియు ప్రభుత్వవిమానములు నాలుగు చెడిపోయినవనియు వలెన్షియా వార్త—

స్పెయినుకు తోడ్పడుటకు కమ్యూనిస్టులు తీర్మానించుకొనుట

మాస్కో జూను ౧౫

స్పెయిను ప్రభుత్వమువారికి సహాయమొసగుటకై రెండవఇంటర్నేషనలు సంస్థ మూడవఇంటర్నేషనలు సంస్థవారికిని పనిచేయుటకుతీర్మానించుకొనిరి— అల్మీరియానగరముపై జర్మని యుద్ధనావలు ఫిరంగీలను ప్రేల్చినపిమ్మట మూడవఇంటర్నేషనలు డిమిట్రాఫుగారు రెండవఇంటరు నేషనలుకార్యదర్శి డిబ్రూకరుగారికి కొక తీగ పంపిరి— స్పెయినుప్రభుత్వమువారికిసహాయమొసగువిషయమై ఈరెండుసంస్థలుకలసి పనిచేయవలయునవియు ఇందులకుగాను రెండుసంస్థల ప్రతినిధులతో ఒకప్రత్యేకసంఘము ఏర్పడవలయుననియు డిమిట్రాఫుగారు తన లేఖయందుసూచించిరి— డిబ్రూకరుగారు ఈసూచనను అంగీకరించుచు ప్రత్యుత్తరమిచ్చినందున మూడవ ఇంటరు నేషనలు సంస్థపక్షమున ౫గురు ప్రతినిధులను డిమిట్రాఫుగారు ఏర్పాటుచేసిరి ఇదే విధమున ౫గురు ప్రతినిధులను రెండవఇంటరు నేషనలువారు ఏర్పాటుచేయవలసియున్నది—౧౦ మందికార్యవర్గములోనే వెంటనే సమావేశమై కార్య విధానమునిర్ణయించెదరని తెలియుచున్నది—

నిన్న ఉదయము బిల్బోకు అగ్నేయప్రక్కనున్న వల్లాకోకో గ్రామమును తిరుగుబాటుదారులు స్వాధీనపరచుకొనిరి బాస్కు సైనికులు ఈనగరమును వదిలిపోవుటకన్నా శత్రువునగరమునకు నిప్పుంపెట్టిపోయిరి—బిల్బోపై దాడి ప్రారంభమైనది మొదలు ౧౦వేలమంది బాస్కుసైనికులను తిరుగుబాటుదారులు ఖైదుచేసిరని ఒక వార్త వచ్చినది

ఐర్లాండు వాలంటీరులు తిరిగివచ్చుట

స్పెయినులోయుద్ధమునందు పాల్గొనదలచిన ఐర్లండు వాలంటీర్లలో ౭౦౦ మంది తిరిగివచ్చుచున్నారు

బీహారులో కాంగ్రెసువారిపై దౌర్జన్యము

పాట్నా జూన్16

బీహారులో గయాజిల్లాలో ౭ కోట్ల బంధగంజ్ వార్డులో యూనియనుబోర్డు ఎన్నిక జరుగుచుండుటచే అచట కాంగ్రెసువారు శిబిరము చేర్పరచిరి ఎవరోకొందరు అకస్మాత్తుగావచ్చి కాంగ్రెసు వర్కరులను కొట్టిరి. కూడ కొట్టిరి కాగితములను తీసికొనిపోయి అందుచేతనే అక్కడలో ఎన్నికలు జరుగలేదు. కొన్ని వార్డులలోను కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికోబడిరి అని గయనుండి వార్త వచ్చినది.

సరిహద్దులో పోరాటము

సిమ్లా జూన్ ౧౦

జూను ౯ వ తేది దోపాలి, పియాజ క్యాంపులలో పోరాటము జరిగినటుల తెలియుచున్నది ౯ వ తేది రజ్ మక్ ... క్యాంపులలోని సైనికులు పియాజ క్యాంపులో కావలి సేసిన క్యాంపుకు ఆ ప్రదేశమునకున్న రోడ్డును రెండుమైళ్ళ పొడుగున కాపలాకాయుచుండి పంజాబు రెజిమెంటు ౪౦ మంది విరోధులు ౧౦వ తేదిన తుపాకులను ప్రేల్చిరి పంజాబు సైన్యము విరోధులను తరిమివేసెను ౧౦ విరోధులు, సైన్యమున ఇద్దరు చనిపోయిరని, ఇద్దరు గాయపడిరని తెలిసినది

సిమ్లా, జూన్ ౧౦

బ్రిటిషు ప్రభుత్వమునకు బద్ధవిరోధియగు ఆర్లాజై ఫకీరు మహమండు రాజ్యమున [సరిహద్దు రాష్ట్రము] స్వగృహమున ప్రాణాపాయస్థితి యందున్నట్లు తెలియుచున్నది

జూను ౧౧ వాడు రాజ్ మక్ వద్దగల మందిదోపిడిదారులు ఒక మోటారులారీని ఎదుర్కొని దానిలోనున్న ఒకనిని చంపి, ఇద్దరిని గాయపరచి ౯ తేదిరాత్రి ఎగువ టోచీ లోయలో ఆ జాడ్ ఖేలు పంచింగు స్టేషనువద్ద అర్ధరాత్రి శత్రువులు ముళ్ళతీగలను దాటి లోపల ప్రవేశించి రాయల్ వార్ విక్ రెజిమెంటుపై తుపాకులను ప్రేల్చిరి కాని వెంటనే వారిని సైనికులు తరిమివేసిరి మరి వజీరుస్థానములో యొక్కడను యితర కలహములు జరుగలేదు ౧౦ వ తేది సాయంకాలము శత్రువులను వెదకుటకు బయలుదేరిన రాజ్ మక్ బన్నూ సైనిక దళములు ఎట్టి ప్రతిఘటనము లేక మరలివచ్చినవి

బన్నూ ఖిటానీ జిర్గా బన్నూ వల్లా డిప్యూటీ కమిషనరు లోకివట్లు గాంబీలా వద్ద సమావేశమై ప్రభుత్వ ప్రతినిధులను కలిసికొనలేదు ... తేది ప్రభుత్వపు ఆజ్ఞ ననుసరించి దోపిడిదారులు ఉమరాకాలాఖైలునుండి యెత్తుకొనిపోయిన ముగ్గురి బాలికలను విడిచిపెట్టలేదు

దోపిడిదారులకును ప్రభుత్వమునకును రాయబారములు జరుగుచున్నను ఈ బాలికలను విడుదలచేయించవలెనను ... దోపిడిదారులు ... ప్రయత్నములకు ఆలస్యము చేయుచున్నారు

కలహకారకుడైన ...ఖాను అతని సోదరుడును ౧౧వ తేది పట్టుబడిరి. ౧౦వ తేదిని మహమూదు జిర్గావారు అతనియింటికి నిప్పంటించి కాల్చివేసిరి

౧౦ వ తేది రాత్రి తానా పైనా క్యాంపుపై శత్రువులు తుపాకులు పేల్చిరి కాని ప్రమాద మెవరికిని సంభవించలేదు- ఇతర ప్రాంతములు శాంతముగానున్నవి- బన్నూ బ్రిగేడు తానా పైనానుండి రాజ్ మక్ క్యాంపుకు ౧౧ తేది మారినది వారితో ఎవరును వారి నెదుర్కొనలేదు రాజ్ మక్ బ్రిగేడుపై తానా పైనా వద్ద శత్రువులు తుపాకులు ప్రేల్చగా వారిని ఫిరంగిదారులు తరిమివేసిరి

జూన్ ౧౧వ తేదిని వజీరుడివిజను కమాండరు మాలిక్ మహమ్మదు జిర్గాతో ప్రసంగించి, తానా పైనా క్యాంపుపై తుపాకులు ప్రయోగించినవారిలో పాల్గొనినందుకు శిరోజ్ ఖానుయింటిని కూలగొట్టవలెనని చెప్పెను ఆప్పుడు జిర్గావారు శిరోజ్ ఖానును అతని సోదరులను కప్పగించుట కష్టమనియు ఎడల అతని యింటిని కాల్చివేయవచ్చుననియు కోరుకొనిరి- దానికి కమాండరు ఒప్పుకొనగా జిర్గావారు స్వయముగా నిన్న ఉదయము యింటికి నిప్పుపెట్టి ఆసోదరులను కమాండరు కప్పగించిరి

దక్షిణ వజీరుస్థానములో అల్లరులు అణగిపోయినను ఉత్తర వజీరుస్థానములో యిప్పీ ఫకీరును అతని సోదరుడు షేర్ జమాను అనువారు ... కరించునట్లు ... ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది

ఎత్తుకొనిపోయినవారి విడుదల

బన్నూ జూన్ ౧౩

ఉత్తర వజీరుస్థానములో యిద్దాఖైలునుండి ఛాందర్ అను ఒక హిందూ యువకుని దోపిడిదారులు ఎత్తుకొనిపోయిరి ఈసంగతి గ్రామంలోని ముసల్మానుల మాలిక్ ... తెలియజేసి ... ఫకీరువద్దకు ఒకరాయబారమును పంపిరి అందును ... యెత్తుకొనిపోయిన హిందువను ... బాదర్ ను మరల విడిచిపెట్టవలెననియు చెప్పవలెనని

ఇప్పీ ఫకీరు సారిమాటలను విని అట్టి బాదర్ అను బాలుని విడిచిపెట్టుదునని వాగ్దానము చేసెను. ఫకీరు చేసిన బాలుని ... ముఖముగ ... వారదుగవిడిచిపెట్టెను

బాలుడు సురక్షితముగా బన్నూ చేరుకొనెను

జూన్ ౧౨వ తేదిన కొందరు ... సేనలను ఎదుర్కొనుటకై అర్ధరాత్రి ... కాని వారు మామిషేల్ క్యాంపులోని సైనికుల ... తుపాకులతో ... ఇదిగాక ... ౪౦ మంది శత్రువులు ... తుపాకులు ప్రేల్చి ... మనగాట్టి-

జూన్ ౧౩ తేది రాత్రి దోసల్లి బాబా క్యాంపుపై శత్రువులు తుపాకులు ప్రేల్చిరి ఇదిగాక మరియెచ్చటను అల్లరులు జరుగలేదు నిన్న రాజ్ మక్ బ్రిగేడు ... శత్రువులను వెదకుటకు బయలుదేరి సురక్షితముగా లాధా చేరుకొనిరి

సిమ్లా జూన్ ౧౬

ఖాసగరులో పరిస్థితులు శాంతముగనున్నవి. టంగ్ ... ప్రాంతమునకు ... కాని యింక ... ఫలితము తెలియలేదు

లాధాలో మంజాయి ... జిర్గాతో సంభాషణలు జరిపిరి గడచిన మూడు మాసములలో ...

... కాందరు ... తొమ్మండుగురు ... అప్పగింపవలెనని ... మిత్రభావము ... శత్రువులు అతని సోదరునితో గూడ ...

ఇజమునకు ... సంఘర్షణలేమియు లేకుండా, లాధాలో ... శత్రువుల ... పోయిరి.

నిన్న ఉదయము ... దుండగులు ... శత్రువు ... చాలాసేపు ... తర్వాత ...

రజమక్ ... క్యాంపుల మీదను ౧౪, ౧౫ తేదుల రాత్రులందు తుపాకులు ప్రేల్చిరి ... ప్రేల్చిరి

కొత్తపట్నం కేసులో
కామేశ్వరరావుగారికి జామీను విడుదల

కొత్తపట్నం రాజకీయపాఠశాలా నిర్వాహకులలో ప్రధానులగు ఎ కామేశ్వరరావుగారికి జామీను నిరాకరించలేదనుటకు ... జిస్ట్రేటు ... న్యాయమూర్తి కింగుగారు జూను ౯వ తేది ఉత్తరువుగావించిరి

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H E H The Nizam's Dominions

[illegible]

Vol. 12. | Mondy 21—6—1937 | No. 13

గాంధి మహాత్ముని నిరుపమాన ప్రభావము

[illegible]

లీప్‌జిగ్‌లో గాంధిటోపీ ఆకర్షణ

[illegible]

భారత దేశముపై దండెత్తిన అలెగ్జాండరు గతి

కుక్కవలె తఱుమబడుట

గ్రీసు దేశపు రాజగు అలెగ్జాండరు భారతదేశముపై క్రీస్తుపూర్వము [illegible] శతాబ్దులకు మధ్య దండెత్తి జయించిపోయిన సంగతి హిందూ దేశ చరిత్రలలో చదివియుందురు అలెగ్జాండరుకు ఈ దేశములో జయము కలిగినది వట్టిమాటయని [illegible] దానివల్ల తేటపడుచున్నది,

[illegible]

బ్రిటిషుచక్రవర్తి పట్టాభిషేకమునకు యూరోపుఖండ మంతటను బ్రిటీషు గూఢచారులు

[illegible]

స్త్రీలకంటె ఎక్కువ సింగారించుకొన్న మహారాజులు

[illegible]

స్త్రీని రక్షించుటకై ప్రాణమిచ్చిన యువకుడు

[illegible]

ఐర్లెండులో జార్జిచక్రవర్తి పట్టాభిషేకపు ఫిలిములు నిషేధము

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy